Reg. No. 1118 315694

వివిధత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 29-7-43 No. 100

ఇటలీ యుద్ధము విరమించునా?

బ్రిటిషు ప్రతినిధులకడకు బడాగ్లియో రాయబారము

'న్యూయార్కు టైమ్సు' పత్రిక ప్రకటించినవార్త

న్యూయార్కు, జూలయి 28:— ఇటలీ నూతనప్రభుత్వాధిపతియగు బడాగ్లియోగారు మంగళవారంనాడు ముగ్గురు ప్రభుత్వాధికారులను ఒక సైనికాధికారిని ఇటలీ ఏవిధముగా లొంగిపోయిన మిత్రమండలికి సమ్మతమగునో మరతులు కనుగొనుటకై పోవుచున్న బ్రిటిషురాయబారి వద్దకు పంపినని నమ్మకమైనవార్త న్యూయార్కు టైమ్సు అను అమెరికను పత్రికకు తెలియవచ్చినది. జర్మను సేనలు ఇటలీనుండి వెడలిపోనిచ్చి తర్వాత మిత్రమండలితో ఒడంబడిక కుదుర్చుకొనుటకు బడాగ్లియోగారు రూహించుచున్నట్లు బ్రిటిషుప్రతినిధితో సంభాషణలు అవసరమైనవి. జర్మను సేనలను సిసిలీనుండి దక్షిణ ఇటలీనుండి ఖాళీచేయు కార్యము త్వరితత్వరగా కొనసాగుచున్నది.

పోపుమధ్యవర్తిత్వం

బడాగ్లియో ప్రభుత్వము తరపున రోమ్‌కాతలిక్ క్రైస్తవ మతగురువగు పోపుగారు తమవద్దనున్న అమెరికా సంయుక్తరాష్ట్రములరాయబారిని, మిత్రమండలి ఇటలీకి విధించు షరతులను తెలుపవలసినదిగా కోరిరని తెలిసినది. బడాగ్లియోగారు మిత్రమండలితో లొంగుబాటు షరతులకై రాయబారములు జరుపుచున్నారనియు పోపుగారు మధ్యవర్తిత్వము జరుపుచున్నారనియు స్విజర్లాండు వార్తాసంఘము కూడా చెప్పినది.

టర్కీతో సంభాషణలు

ఇటలీ క్రొత్త మంత్రివర్గములో విదేశాంగ మంత్రిగా నియమింపబడిన రఫేల్‌గారిగ్లియాగారు నేడే టర్కీనుండి ఇటలీకి పయనమై పోవుచున్నారు. ఇంతవరకు టర్కీలో వీరు ఇటాలియను రాయబారిగా నున్నారు. వీరు విదేశాంగమంత్రియైనతర్వాత, టర్కీతో సంభాషణలు జరుపుటవల్ల వీరి ఇటలీప్రయాణ మింతవరకు ఆగిపోయినది ఇటలీకి మిత్రమండలికి మధ్య ఒడంబడిక కుదుర్చుటకు టర్కీ సహాయపడునా అని వీరు కనుగొనియుందురని, వార్తలలోకలదు.

ఇటాలియనుప్రజల ఆందోళన

కొద్దిరోజులలో యుద్ధము తీరుననియు తాము శాంతముగా కాలము గడపవచ్చుననియు ఇటాలియను ప్రజలు ఆశించుచున్నారని ఇటలీనుండి వచ్చిన ప్రయాణీకులు చెప్పిరి

ఇటలీలో ప్రజాస్వామ్యముపట్ల అభిమానముగల పార్టీలవారు ట్యూరిమలో సమావేశమై బడాగ్లియోగారి కొక తంతిపంపిరి. మిత్రమండలితో స్నేహపూర్వకమగు ఒడంబడిక, ఇటలీనుండి జర్మనుసేనల నిర్గమనము ప్రజాస్వామ్య ప్రభుత్వస్థాపనము ఫాసిస్టునాయకుల అరెస్టు ఫాసిస్టులు చెరలోనుంచిన రాజకీయ నాయకుల విడుదల ఈ తంతిద్వారా వారు గాఢముగా వాంఛించుచున్నారు. ఈకోరికలన్ని సఫలపరచనిచో ఇటలీలో అంతర్యుద్ధము తప్పదని ఆ తంతిలో స్పష్టముగా కలదు. బడాగ్లియో ప్రభుత్వము తాత్కాలికమైనదనుటకు మేనేనియు, శాశ్వత ప్రభుత్వము ప్రజలచే ఎన్నుకొనబడవలెననియు వీరు పట్టుపట్టుచున్నారు.

ఇటలీ మిత్రమండలిని నుంచిమాట చేసికొనవలెనను వాంఛను వెల్లడించుటకై మైలునూలో ప్రజలు జరిపిన ప్రదర్శనములను ఇటాలియను ప్రభుత్వ మణచివేయ జాలకున్నారు.

ఇటలీ లొంగేవరకు యుద్ధం తప్పదు

రూజ్వెల్టు అధ్యక్షుని ప్రకటన

లండను, జూలై 28:— అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రజలనుద్దేశించి రూజ్వెల్టుగారు రేడియోద్వారా ప్రసంగించుచు ఇటలీ లొంగిపోవువరకు ఇటలీతో యుద్ధము తప్పదని సూచించిరి. వారిప్రసంగములోని ముఖ్యవిషయములు "యుద్ధం ప్రారంభించినది జర్మనీ ఇటలీ జపాను లైనప్పటికిని యుద్ధమును ముగింపగలుగునది మిత్రమండలియే అని ఏడాదిన్నర క్రిందటనే చెప్పితిని.

ఇటలీలో ఫాసిస్టు శకము అంతరించుచున్నది. అపజయములను శాంతముతో నెదుర్కొనుటకు లేగినంత నిబ్బరమును సైతి బలమును ఫాసిస్టు నాజీసిద్ధాంతములవల్ల అలవడ నేరవని స్పష్టమైనది. ఓటమిరాగానే ఆదేశములలో కలుగుచున్న నిరుత్సాహమే ఇందుకు నిదర్శనము.

మిత్రమండలి కాల్బల నౌకాబల విమాన బల ఆధిక్యత సరియైన సమయమున వ్యక్తమైనది.

ముసోలినీ మానముకాపాడుటకు వలసినంతగా ఇటలీకి సహాయము చేయుటకు హిట్లరు నిరాకరించెను. సిసిలీలో యుద్ధపరికరములన్నిటిని జర్మనులే వాడుకొనుచుండుటచేత ఇటాలియనులకు లొంగుబాటు తప్ప శరణ్యము కనబడుట లేదు. జర్మనీ ఇటలీని బారవిడుచుననియు జర్మనీ ఇటలీ జపాను త్రైపాక్షిక ఒడంబడికకేవలము నామమాత్రమే అనియు ముసోలినీకి గోచరమయ్యెను.

సిసిలీలో మన సేనానులు మన అభినందనముల కర్హులు. సిసిలీలో ఇతర స్థలముల కన్న అట్టను బ్రిటిషుసైన్యము యుద్ధము సాగించుకతేనియా ప్రదేశంలో జర్మనుల ప్రతిఘటనము చాలా హెచ్చుగానున్నది. కాని జర్మను లిచ్చట విశేషనష్టమునకు గురియగుచున్నారు. అమెరికనుసేన సిసిలీ ఉత్తరకోస్తాలో పాలెర్మోనుండి ముందుకు సాగినది. మిత్రకాల్బల నౌకాబల విమానబలముల అద్భుతసహకారమును చూచినతర్వాత అట్టి సహకార మసంభవమను భావము తొలగిపోవుచున్నది. 1 కోటి 90 లక్షల టన్నుల నావలను ఈ యేడు మన దేశము నిర్మించినది. పై ఏడు 2 కోట్ల 10 లక్షల టన్నుల నావలను నిర్మింపగలము."

సిసిలీ యుద్ధం చివరదశకు వచ్చింది

మిత్రసేనలు ముందుకు చొచ్చినవి

ఉత్తరాఫ్రికా, జూలై 28:— సిసిలీలో యీ క్రింది పట్టణములు మిత్రసేనలచే క్రొత్తగా ఆక్రమింపబడెను:—

(1) ఆలిమీనియా, (2) పెట్రాలియా, (3) కొన్లైసానో, (4) కాల్టావుటూరో, (5) పోలిజ్జి, సిఫాలూకు దక్షిణంగా 25 మైళ్లలో ఆలిమీనా కలదు. మిగిలిన పట్టణములు ఆలిమీనాకు సిఫాలూకు మధ్యగా ఉన్నాయి

2 ఇటాలియను డివిజనులు మెస్సీనావైపు పారిపోయెను

నేటి రాత్రి ఆక్సిస్సు రేడియో ఇట్లు ప్రకటించెను:—

రెండు ఇటాలియను డివిజనుల సేన మెస్సీనా వైపుకు తప్పించుకొని పారిపోయెనని తెలియుచున్నది.

మెస్సీనాకొరకై యుద్ధము

మెస్సీనాపట్టణమును పట్టుకొనుటకొరకై మిత్రసేనలు ముందుకు సాగిపోవుచున్నవి కనుక తీవ్రపోరాటం త్వరలోనే జరుగగలదు.

బ్రిటిషు అష్టమసైన్యంయొక్క గస్తీ పటాలముల నిత్యకృత్యచర్యలుతప్ప అక్కడ బ్రిటిషు అష్టమసైన్యము పెద్దయుద్ధం చెయ్యడంలేదు. ఇటలీలో జరిగిన రాజ్యాంగ సంబంధమయిన మార్పులవల్ల ఇచటి అక్షసేనలయందు అల్లకల్లోలము యేమియున్ను జరుగలేదు.

మిత్రవిమానదాడులు

మిత్రవిమానాలు ఇటలీమీద తీవ్రవిమాన దాడులను జరిపి కాపువామీదను, నేపిల్సుమీదను, లియోనీలోను, కాలిసేలోను గల రైలుమార్గములమీదను ఇటలీ దక్షిణాగ్రంలోని సాలియాలోని విమానాశ్రయంమీదను బాంబులు వేయబడెను.

సిసిలీయుద్ధంలో దుష్కరమైనఘట్టం సమీపిస్తూంది

ఉత్తరాఫ్రికాలోని రూటరు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

మెస్సీనాకు 90 మైళ్లు పడమరగానున్న సిఫాలూ అను పట్టణమును మిత్రసేనలు ఆక్రమించెను. ఇచటి మిత్రసేనలు, ఎట్నా దుర్గశ్రేణివద్దనున్న పెద్ద జర్మను సేనలమీదకు పోవుచున్నవి. కొత్త అక్షసేనలు ఇటలీనుంచి మెసీనాకు వచ్చుచున్నవి.

సిఫాలూను పట్టుకొన్న అమెరికను సేన ఇప్పుడు మరొక 10 మైళ్లదూరంలో సాన్‌స్టిఫానో డికామాస్ట్రావద్దను బలమైన జర్మనుసేనవైపుకు పోవుచున్నది.

సిసిలీలోని యుద్ధయాత్రలో దుష్కరమైనఘట్టము సమీపించుచున్నది. అమెరికనుసేన నేడు బెర్మినినుంచి 15 మైళ్లు ముందుకు పోయెను.

స్వతంత్ర ఫ్రెంచివర్గమువారి ప్రకటన

ఫ్రెంచి స్వాతంత్ర్య ప్రభుత్వవర్గమువారు జిరోసేనాని అధ్యక్షతను సమావేశమైరి. ఇటలీ వ్యవహారపరిస్థితులలో ఏర్పడినవిషమ స్థితినిగూర్చి ఆలోచించిరి. వీరొక ప్రకటన చేయుదురు.

సిఫాలీని అమెరికనుసేన ఆక్రమించిన పిమ్మట అమెరికనుసేన 5 పట్టణములను యీవరకే ఆక్రమించెను. శత్రుసేనలు అలీలా మొదలుకొని రిగాలంటోవరకు ఒక్క శ్రేణిగా స్థావర మేర్పరచుకొని యున్నవి. ఈ శత్రుసైనిక శ్రేణివైపుగా అమెరికను సేన ముందుకు త్రోసికొని పోవుచున్నది.

లెనిన్గ్రాడువద్ద రష్యను విజృంభణ

జర్మనుల ముట్టడి త్వరలో అంతమందును

ఓరెలువద్ద జర్మను తిరోగమన మార్గము మూతపడినది

మాస్కో, జూలై 28:— లెనిన్గ్రాడుకు 30 మైళ్ల దూరమునగల ఉంగా రైలుస్టేషను కొఱకు రష్యనులు తీవ్రతరమైన పోరాటము ప్రారంభించిరి. ఈ ప్రయత్నము సఫలమైనచో, లెనిన్గ్రాడుకు జర్మనుల ముట్టడివల్ల ఏర్పడిన పరిస్థితి తొలగి మాస్కోనుండి లెనిన్‌గ్రాడులోని రష్యనులకు సప్లయిలు సైనిక సహాయము వచ్చుటకు దివ్యమైన అవకాశ మేర్పడగలదు.

ఓరెలు ప్రదేశము

మాస్కోరంగ దక్షిణభాగమున ఓరెలు ప్రదేశమున ఓరెలునగరమును అన్ని వైపుల చుట్టుముట్టి సోవియటు సంరంభము చాలాసేపరకు ఫలప్రదమైనట్లే. నగరము నుండి పడమరగా జర్మనులు పారిపోవుటకు వీలున్న దారి త్వరగా మూసుకొని పోవుచున్నది.

ఓరెలునకు వాయవ్యమున బ్రియాన్స్కు రైలుమార్గమునకును రష్యను సేనకును మధ్య గల దూరము 5 మైళ్లు మాత్రమే.

ఓరెలున కు తరమున జర్మనులు చాలా టాంకులను వదులుచున్నారు. గాని అందుకు తగ్గలాభము కలుగకపోగా విశేషమగు నష్టముమాత్రము వారికి కలుగుచున్నది.

దక్షిణమునను శత్రువు నగరమువంకకు వెనుకకు తగ్గుచున్నాడు.

ఇటలీకి వలసరాజ్యాలు తిరిగి యివ్వబడవు

కామన్సులో ఈడెను సమాధానం

వెస్టుమినిస్టరు, జూలయి 28:— నేడు కామన్సుసభలో ఒక సభ్యుడు యీ క్రింది రీతిగా ప్రశ్నించెను:—

మిత్రమండలిని శరణువేడి ఇటలీ మర్యాదగా లొంగిపోయినట్లయితే, ఇటలీకి యిదివరలో ఉత్తరాఫ్రికాయందుండిన రాజ్యభాగములు తిరిగి యిటలీకి యిచ్చివేయబడునా?

పై ప్రశ్నకు బ్రిటిషు విదేశాంగమంత్రియగు యీడెనుగారిట్లు జవాబు చెప్పిరి:— "అవి తిరిగి యివ్వబడవు."

యూరోపియను మిత్రరాజ్యాల ఒడంబడిక

అక్షరాజ్యాలతో స్వతంత్రంగా సంధిచేసుకోరాదు

వెస్టుమినిస్టరు, జూలై 28:— నేడు కామన్సుసభలో ఒక సభ్యుని ప్రశ్నకు ప్రత్యుత్తరంగా చర్చిలుగారిట్లు జవాబు చెప్పిరి:—

జపానుతో యుద్ధంచేస్తున్న అయిరోపా ఖండంలోని మిత్రరాజ్యాలు ఒక ఒడంబడిక చేసికొని యున్నవి. ఈ యూరోపియను మిత్రరాజ్యాలన్నియు తమకుగల అర్థబలమును అంగబలమును సమస్తవస్తు సంపత్తియున్ను అక్షరాజ్యాలపై ప్రయోగించి యుద్ధము చేయవలెననియు, ఏ అక్షరాజ్యముతోనైనను ఈ యూరోపియను మిత్రరాజ్యములో ఏదియైనను బహిరంగ స్వతంత్రంగా సంధి చేసికొనరాదనియు ఒడంబడిక చేసికొనబడెను.

బ్రిటిష్ దక్షిణాఫ్రికా ఎన్నికలు

స్మట్సు పార్టి గెల్చింది

కేపుటౌను, జూలయి 28:— బ్రిటిషు దక్షిణాఫ్రికా శాసనసభకు ఎన్నికలలో జనరలు స్మట్సు పక్షమువారికే ఎక్కువ స్థానములు లభించెను. ఇంకా 63 స్థానముల తాలూకు ఎన్నిక ఫలితములు తెలియలేదు. స్టాండర్డను అను నియోజకవర్గమునకు అభ్యర్థిగా స్మట్సు ఎన్నుకొనబడెను.

ఇటలీలో ఫాసిస్టుపక్షం రద్దుచేయబడింది

ఉత్తర ఇటలీకి కొల్లలుగా జర్మను సేనలు

లండను, జూలై 28:— "బ్రెన్నరుకనుమద్వారా జర్మనుసైన్యం ప్రవాహరూపంగా ఇటలీ ఉత్తరభాగంలోనికి త్రోసికొనివచ్చుచున్నది. మిత్రసేనలతో ఇటలీలో యుద్ధము సాగించుటకే జర్మనులు నిశ్చయించిరి. వారు సులభముగా ఇటలీని వదలిపోరు. ఇటలీకి వచ్చు జర్మన్ సేనలలో చాలామంది రష్యాయుద్ధంలో ఆరితేరినవారు. ఇటలీ మధ్యభాగమునుండి బలమైన ఇటాలియను సైన్యము ఉత్తర ఇటలీకి పోయినది"— ఈ వార్తలను స్వెన్స్కా డాగ్‌బ్లాడెటు అను స్వీడెను దేశపుపత్రిక ప్రకటించెను.

ఇటలీ గొప్ప యుద్ధరంగం కావచ్చును

దీనినిబట్టి చూడగా జర్మను సేనలు యుద్ధము చేయకుండ ఇటలీని వదలిపెట్టిపోవునని తలచుటకు వీలులేదు. మిత్రసేనలతో ఇటలీలో యుద్ధము చేయుటకు జర్మనీ సిద్ధముగానే యున్నది.

ఫాసిస్టుపార్టీ రద్దు - ఇటలిమంత్రివర్గ చర్య

ఇటాలియనులను మిత్రసేనలతో తీవ్రతరమగు యుద్ధమునకే ఆయత్తమైనారని ఇటాలియను రేడియో తెలిపినది. మిత్రమండలితోపోరు జరుపుదమని సాగింపజాలకపోవుటవల్ల ముసోలినీగారి ఫాసిస్టుపార్టీ రద్దుచేయబడిన పైరెగించెను. ఇటలీలో క్రొత్తమంత్రివర్గము నిన్న సమావేశమై ఇటువంటి ఉత్తర్వు చేసినట్లు ప్రభుత్వ వార్తాసంఘముగూడ ఎరుపరచినది. ఉత్తరువు అమలుకు వలయు చర్యలీవరకే ప్రారంభమయ్యెను. దేశరక్షణ మయిక నేరములను విచారణ చేయుచుండిన ప్రత్యేక సంఘములకు బదులు సైనిక విచారణ సంఘములు ఏర్పాటు అగును.

హంగేరి సరిహద్దులో జర్మను సేన

లండను, జూలై 28:— హంగేరి సరిహద్దువద్ద విస్తారమగు జర్మను సేన గుమిగూడుచున్నట్లు టర్కీనుండి వార్త వచ్చెను. హంగేరి మంత్రివర్గము సాయంకాలము 6 గంటలకు సమావేశమై అర్ధరాత్రివరకు పరిస్థితులను గురించి తీవ్రముగా చర్చించెను.

1928 సంవత్సరపు నట్టంప్రకారం ఫాసిస్టు గ్రాండుకౌన్సిలుకు చేకూరిన అధికారములన్నియు తొలగినవి. నిన్న బడాగ్లియోగారి అధ్యక్షతను మంత్రివర్గ సమావేశము జరిగెను.

ఫాసిస్టుపార్టీ రద్దుకుకారణము

ముసోలినీగారి ఫాసిస్టు నిర్మాణము ఇటలీలో మూలుటకు కారణమును ఇటాలియను రేడియో ఇట్లు వివరించెను. "ఇటాలియను ప్రజలకు అది సహాయకారిగా నుండుటకుబదులు ఆటంకముగా పరిణమించెను. ఫాసిస్టుప్రభుత్వమును అంతమొందించుటకు ఈ యుద్ధసమయమునే ఎందుకు బాధ్యుహూర్తము కుదిరెననగా, మిత్రమండలితో యుద్ధముచేయుటలో ఫాసిస్టుపార్టీ, దక్షత కనబరచలేదు. దేశముయొక్క శక్తిని యావస్తును కేంద్రీకరించి వినియోగింపజాలకపోయెను. మిత్రమండలితో ఇకబాగా యుద్ధము సాగునని బడాగ్లియో చెప్పినమాటయే ప్రతి ఇటాలియను దేశీయునిలోను ప్రతిధ్వనించుచున్నది."

హాంబర్గుపై ఉగ్రమైన దాడి

విశేషనష్టం కలిగినట్టు జర్మనీ అంగీకరించింది

లండను, జూలై 28:— ఎక్కువసేపుగను అత్యంత ఉగ్రముగను నిన్నరాత్రి హాంబర్గుమీద బ్రిటిషువిమానాలు దాడి జరిపెను. మూడురోజులలో యిది ఆరవదాడి. విశేషసంఖ్య ఆర్. ఏ. యఫ్. బాంబర్లు పాల్గొనెను. వాతావరణం అనుకూలంగా నుండినందున బాంబులు లక్ష్యములకు తగులుట బాగా కన్పించెను. విశేషనష్టమేర్పడినదనీ దాడి కడుదారుణముగా నుండెనని జర్మనువార్తాసంఘం వివరించెను. జర్మనీయొక్క రెండవ పెద్దనగరమును, ముఖ్యమగు జలాంతర్గాములు తయారగు కేంద్రమునగు హాంబర్గుమీద ఆర్. ఏ. యఫ్. వారు వరుసగా రాత్రి నుచారు 2300 టన్నులకు పైగా బాంబులు కురిపించిరి.

ప్రపంచంలో అత్యంత దారుణముగా అనేకసార్లు బాంబుచేయబడ్డ పట్టణాలలో యిది రెండోపట్టణం. బ్రెమెన్‌తోపాటు యీ పట్టణముపై కూడా 104 దాడులు జరిగెను. తొలోనుకే యింకా ప్రధానస్థానమే యున్నది.

రూరులో లక్ష్యములకూడా బాంబుచేయబడెను. జర్మనీపై జల్లిన మన విమానాలు నూడు శత్రువిమానాలను నాశమొనర్చెను. హోలెండు ఫ్రాన్సు జర్మనీలలో విమానాశ్రయములు పైల్వేలు బాంబుచేయబడెను. మన విమానాలలో 18 బాంబర్లు కన్పించలేదు.

స్పెయిను ప్రభుత్వం మార్పుకు యత్నం

బ్రిటను సాయం చేయునా?

లండను, జూలై 28:— స్పెయినులో ఫ్రాంకో ప్రభుత్వమును తొలగించి రాజప్రభుత్వమును ఏర్పరచుటకు గాను స్పెయిను జేకోయులను రాజపక్షపాతి మూనులు పోర్చుగలలో సమావేశములు చేయుచున్నారు. పోర్చుగల్‌లో వారొక ప్రభుత్వ మేర్పరచుదురు. బ్రిటను పక్షముగా నున్నచో స్పెయినులో ప్రవేశింతురు.

మండాకు సమీపంలో మిత్రసేనలు

వేకుదీవిపైనా, హాంకాంగుపైన తీవ్ర విమానదాడి

లండను, జూలై 28:— నైరుతి పెసిఫికు మిత్రకాంట్యాలయము నుండి గాయిటరువిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు. మాండాకు మిత్రసేనలు 1¼ మైలు దగ్గరలో నుండుటవల్ల న్యూజార్జియాలో యీ జపాను స్థావరముయొక్క పతనం ఆసన్నమైయున్నట్లు దోచుచున్నది. అమెరికనులు రెండోరోజీద్వీపంలో దిగినప్పటినుండి ఎడతెగక మాండాపై విమానదాడులు ధూపైన్యాలదాడులు సముద్రం నుండి పిరంగుల కాల్పులు విశేషముగా జరుగుచుండుటచేత జపానుశిబిరము బలహీనమగుచున్నది. శత్రుప్రతిఘటనను జయిస్తూ అమెరికనుసేనలు మాండాకు తూర్పు ఆగ్నేయదిశలో గల బెలేరే అను కోస్తాగ్రామము చుటుముట్టుచున్నవి. ఈపురోగమనంవల్ల మిత్రసేనలు విమానాశ్రయానికి 2100 గజముల సమీపంలో నున్నవి.

విలావిమానాశ్రయంపై దాడి

లొలొంబంగరా అను పాలమన్ దీవి యందలి విలా విమానాశ్రయంమీద మన విమానాలు దెబ్బతీసెను.

మిచ్చెలీ, లిబరేటరీ విమానాలు సాలమోవాను దారుణముగా బాంబుచేసెను ఆ విమానాశ్రయమునకు లోగ్యూ పట్టణానికి కేలాకొండలో శత్రు ఫిరంగులకు బాంబుదెబ్బలు తగిలెను.

జపాను విమానాల దాడి

జపానువిమానాలు ఏ ప్రయోజనం లేకుండా నాసాపేసు ఉత్తరమున సాలస్ తటాకపు ప్రాంతంమీద దాడి జరిపెను. దానివల్ల ఎట్టినష్టం కలుగలేదు.

అమెరికను గాలికోట విమానాలు లే ప్రాంతముమీదను విటూదీవులపైనను దాడి సలిపెను.

వేకుదీవిపై దాడి

వాషింగటను, జూలయి 28:— అమెరికనువిమానాలు నిన్న వేక్‌దీవిపై దాడి చెల్లి విమానశ్శ్రేణులు ప్రేల్చబడుచున్నప్పటికి లక్ష్యాలను గురిగా బాంబు చేసెను. 7 జపాను విమానాలు నాశమొనర్పబడెను. బహుశా అయిదు, లేదా మూడు చెడెను.

అమెరికను విమానాలు కిస్కాపై జూలై 26 వ తేదీని 13 సార్లు, జూలై 27 వ తేదీని 6 మార్లు బాంబుచేసి పెద్దగుంటలు ప్రేలుళ్లు కలిగించెను.

హాంగ్‌కాంగ్‌పై దెబ్బ

మిత్రవిమానాలు యీ దినమున హాంగ్‌కాంగు బాంబుచేసెనని జపాను వార్తాసంఘము దెలిపెను. అమెరికను బాంబర్లు టాకింగు ఇమజికి ఫెడ్‌రాష్ట్రముపై కూడా దెబ్బతీసెను.

రోమునగరముపై బాంబుప్రయోగము

బ్రిటిషు ప్రధాని ప్రకటన

వెస్టుమినిస్టరు, జూలై 28:— "బాంబులమూలంగా చెడిన రోమ్ రైలు స్టేషనును మెడ్లను మరమ్మతుచేసి రోంమీద గా సైనిక సప్లయిలను చేరవేయుటకు ఇటాలియనులు ప్రయత్నము చేసినచో, రోమునైపు మరల మేము బాంబులు వేసితీరదము. ఇదివరకు బాంబులు వేసినందుకు మేము విచారపడుటలేదు." అని చర్చిలుగారు కామన్సు సభలో ఒక ప్రశ్నకు సమాధానము చెప్పిరి.

ఫ్రాన్సుతో సంధికి జర్మనీ సంసిద్ధత

న్యూయార్కు, జూలై 28:— ఫ్రాన్సుకు జర్మనీకి మధ్య యిప్పుడు తాత్కాలిక మగు యుద్ధవిరామము ఒడంబడిక మాత్రమే అమలులో నున్నది. ఫ్రాన్సుతో జర్మనీ శాశ్వతమగు సంధి త్వరలో కుదుర్చుకొనవచ్చునని సేషనలు బ్రాడ్‌కాస్టింగు కంపెనికి నికటమైన వారి దగ్గరనుండి సమాచారం తెలిసినది.

కామన్సుసభలో ఒక సభ్యుడిట్లు ప్రశ్నించెను:—

రోమునగరాన్ని అరక్షితనగరంగా పరిగణించవలెనంటే అందుకు ఉండవలసిన మరతు నిర్ణయములేమిటి? పై ప్రశ్నకు యీడెనుగారిట్లు జవాబు చెప్పిరి:—

ఈ విషయమై ఇటలీప్రభుత్వము మాకు ఏమైనా విన్నవించుకొన్నట్లయితే, అప్పటి సందర్భ పరిస్థితులనుబట్టి ఆ విషయమై మేము ఆలోచించి చెప్పగలము.

బ్రిటిషు విమానశాఖామంత్రియగు సర్ ఆర్చిబాల్డు సింక్లరుగారు యీ క్రిందివిషయములను సభలో తెలియజేసిరి:—

సాక్‌లో రెంజోలో బాసిలికాకు మిత్రవిమానదాడివల్ల ఎంతనష్టము కలిగెనో చాలా ఎత్తునుండి తీయబడిన ఫోటోలలో కన్పించుటలేదు.

అమ్మకం

స్ప్రేయింగ్ & టైరు (కంప్రెసర్)

బాటిళ్ళు, పోర్టబుల్ సోడా వాటర్ మెషిన్, న్యూసోనిట్ "సనెక్" బోర్డులు, షీట్ గ్లాసు, మైం స్విచ్చెసు, ట్రాన్సుఫారములు, లాంటరన్ స్లయిడ్ ప్రొజెక్టరు, ప్యాకింగ్ మెషీనులు, ఎలెక్ట్రికిటీతో ఆపరేటు చేయబడు జెట్టెటోనర్ మొదలైన కేటరు అమ్మబడును. వివరములకు,

ARGUS COMPANY,
Gunfoundry, Hyderabad - Deccan.

ప్రకటన

హనుమాన్ ఫ్యాన్సీ స్టోర్సువారిచే

అడ్డరుచేయబడి, వారి రిక్కుమీద తాడిపత్రి, కనరా యిండస్ట్రియల్ బ్యాంకింగ్ సిండికేటు లిమిటెడ్ వారి గిడ్డంగిలో నుంచబడిన నెం. 61 రు మెట్టూరు పుల్లు 4 బేళ్లు, దిగువ సంతకము చేసినవారిచేత గాని లేక వారి యేజంటు ద్వారాగాని, 31-7-43 సాయంత్రము 8 గంటలకు తాడిపత్రిలో సదరు బ్యాంకు గిడ్డంగి ఆవరణయందు బహిరంగముగా వేలములో అమ్మబడును. ఈ సరుకులు అమ్మగావచ్చిన మొత్తములో ఖర్చులు పోను మిగతా సొమ్ము పైన తెలిపిన హనుమాన్ ఫ్యాన్సీ స్టోర్సువారివల్ల రావలసిన బాకీ క్రింద పార్టు పేమెంటుగా జమకట్టుకోబడును. కావలసినవారు వేలము సమయమున వచ్చి పాటపాడవచ్చును.

జెనుకూరు, 22-7-1943. } అబ్దుల్లా కాసం, మేనేజరు.

కతియవార్ ట్రేడింగ్ యేజన్సీ.

మౌఖిక

మద్రాసు కాపురస్తుడు కూరేటి నాగేశ్వరరావు "సూర్యప్రభ" 2-7-43 తేదీ సంచికలో "ప్రకటన" యను శీర్షిక క్రిందను, ఆ తేదీదనే వేరు అచ్చు కరపత్రములమూలకముగాను ప్రచురపరచిన సంగతులన్నియు సర్వాబద్ధములు. నా స్వాధీనములోనున్న స్థిరచరాస్తులన్నియు నా స్వార్జిత ఆస్తులై యున్నవి. నా తండ్రిగారి సొత్తుతో నేను యెట్టి ఆస్తులు సంపాదించి వుండలేదు. నా జోడ్పుతో సదరు నాగేశ్వరరావు బిలింగును కట్టివుండలేదు. నా ఆస్తులలో సదరు నాగేశ్వరరావుకు యెట్టి భాగార్హతయును లేదు. ఆస్తులను నా యిష్టప్రకారం వినియోగించుకొనుటకును, అన్యాక్రాంతపరచుటకు నాకు సంపూర్ణాధికారముకలదు. మైనరు రంగారావు సదరు నాగేశ్వరరావుకు సహోదరుడు కాడు. నా ద్వితీయభార్య కుమారుడై వుండి నా సంరక్షణలోవున్నాడు. అతనితో సదరు నాగేశ్వరరావుకు యెట్టి జోక్యమును లేదు.

బెజవాడ, 26-7-43. } ఇట్లు, కూరేటి వెంకటరత్నంబాస్.

వేలం నోటీసు

విజయనగరం యెస్టేటు చీపురుపల్లి, రణస్థలం తాలూకాలగ్రామాలలోని బంజరు భూములు, మెట్టుసాగుకు, అంగుల సాగు హక్కు నజరానాకు చీపురుపల్లి మకాంలో 2-8-1943 తేదిని, రణస్థలం మకాంలో 3-8-43 తేదిని బహిరంగంగా వేలం వేయబడును.

కావలయు భోగట్టాకు యెస్టేటు కలెక్టరు వారికి లేక తాణాఅమీనుగారికిగాని వ్రాయవలెను.

చీపురుపల్లి తాణా

		య.	పై.
1. చెట్టుబొడాం	...	40	30
2. బూర్జతెల్స	...	46	62
3. గడిముడిడాం	...	50	00
4. బొండపల్లి	...	18	96
5. నడింపల్స	...	86	71
6. గంగంపేరపాలెం	...	112	29

రణస్థలం తాణా

		య.	పై.
1. కొంపములగాం	...	375	61
2. లావేరు	...	29	07
3. కమ్మకొడాం	...	46	00
4. అదపాక	...	23	22
5. పంచాం	...	99	88

(సం.) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. యస్. ఎస్టేటు కలెక్టరు.

శగలకు రామబాణం

ఫునాతిలేంద్ర

ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అందము కలగోరువులకు, స్త్రీల కుమకుమబ్బాలకు, మాత్రబ్బాగులకు పజ్జాయుగము.

సీసా 1-8 రు. 1-8-0. అంగడివారుకడ నుండి అత్తరు సీసా అ. రి/- వ. పి. ఖ. 7

పి. పి. ఏ. అండు కంపెనీ,
అయస్కాంతజాల మొదలగు, నెల్లూరులో.

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆషాఢ బ॥ చతుర్దశి 1943 సం॥ జూలై 30 శుక్రవారం

పు॥ చతు పూర్తి ఆర్ద్రా ఉ 8-36 వర్జ్యం రా 9-46 ల 11-32 కు.

అమావాస్య జూలై 31 శనివారం

శ॥ చతు ఉ 7-25 ఆప అమావాస్య పుష ఉ 10-56 వర్జ్యం రా 7-49 ల 9-35 కు



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఆషాఢ బ॥ త్రయోదశి

గురువారము

అధ్యక్షుని విజ్ఞప్తి

ఆంధ్ర మహాసభాధ్యక్షులు, రాయలసీమ మోమునివారణకు ప్రారంభించిన నిధికి కోస్తా జిల్లాల ఆంధ్ర మహాజనులు హృదయత్యంతోత్సాహముతో తోడ్పడి ఇంతవరకు అఖండమగు జయమును చేకూర్చెనని అంగీకరింపక తప్పదు. సర్ విజయాగారి వెంట పర్యటనమున పాల్గొనిన ప్రధాన కార్యదర్శి వెన్నేటి సత్యనారాయణగారు, చెన్నపురియందు ప్రసంగించుచు వెల్లడించినటుల, ఈ నిధి వసూళ్లకు ఏ ప్రదేశమునందును, తగినంత సావకాశముతో ముందుగ నెట్టి ఏర్పాటులును గావింపలేదు. మహాసభాధ్యక్షులకి స్వాగత మొసగుటకప్పటికప్పుడు ఏర్పడిన స్థానిక సంఘములు, ఏ కొలది మొత్తములనో దప్ప, ఎక్కువ వసూలు చేసి యుండలేదు. సర్ విజయాగారు వచ్చినప్పిమ్మట, రాయలసీమయందు ఆంధ్రసోదరులు పడుచున్న మోమ బాధలను విని, ప్రజలప్పటికప్పుడు శమింతా తాముగ విరాళములు కొసగిరి. సర్ విజయాగారైనను ఏ ప్రదేశమునందును ఎక్కువ కాలము నిలచి వసూళ్ళు గావించుటకు సావకాశము లేకపోయినది అట్టివో, వీరు పర్యటనమున సాగించిన పండ్రెండు దినములలోను 70 వేల వరకును వసూలు చేయగల్గుట సామాన్య విషయము గాదు. కాని రాయలసీమ ప్రజ బాధల నివారించుట కీ మొత్తమేమాత్రము చాలదు. ఇంతకంటె నెన్నియో రెట్లు కావలసియున్నది. అంత కార్యభారమును అధికారేతరమగు సంస్థ లెవ్వియు పూర్తిగ వహింపజాలవను విషయము నిజమే. అయినను కష్టములందున్న సోదరాంధ్రులకు సాధ్యమైనంత సూచకముగ కనీస మొత్తములకు రూప్యము లైనను వసూలు చేయవలె నని ఆంధ్ర మహాసభాధ్యక్షుడు సంకల్పించుకొనెను. అంతకంటె తక్కువ సమర్పించుట కోస్తా జిల్లాల ఆంధ్రులకుగూడ గౌరవ ప్రదముగాదు.

అందుచే రాయలసీమ నిధి వసూళ్లకు గడవును ఆగస్టు 1-వ తేదీవరకు పొడిగించి, అంతవరకును అన్ని ప్రాంతములయందును వసూళ్ళను సాగింపవలె నని సర్ విజయాగారి రిటీపలనే విజ్ఞప్తిని గావించియుండిరి. ప్రత్యేక మగు స్థానిక సంస్థలకు వారిపుడు గావించిన విన్నపము పేరొకచోట ప్రకటింపబడెను. కోస్తాజిల్లాలలోని ప్రజలును స్థానికసంస్థలును ఉత్సాహములో కృషి సల్పిన యెడల, లక్షము ధర్మచేయు టేమాత్రమును కష్టము గాదు. గవర్నరుగారి వారము నెల్లూరునకు వెళ్లినపుడు ఒక నెల్లూరు ప్రజల తరఫున మాత్రమే బి. రామచంద్రా రెడ్డిగారు లక్షరూప్యములను యుద్ధనిధికి కానుకగ సమర్పించెను. బెజవాడయందు నాల్గులక్షలకుపైగా చదివించిరి. రాజమహేంద్ర వరమునకు 238 వేల నొసగిరి. అట్టి చోట్ల మన కంటె యెదుట దుర్భర మగు మోమమునకు గురియై అలమటించుచున్న తోటి సోదరులకు సహాయమొనర్చు విషయమున వీరి వదాన్యత వెనుకబడు నని తలంపము.

ఈ మోమనిధి కొనగబడు ప్రతిదమ్మిడీయును, చాల జాగ్రత్తతో ప్రత్యక్షముగ మోమ బాధా నివారణకు మాత్రమే వెచ్చింపబడుచున్నది. అనంతపురమున మొన్న నమూనా వేశమైన ఆంధ్రమహాసభ స్థాయి సంఘముల నిర్ణయములే ఇందుకు నిదర్శనము. స్థాయి సంఘమువారి నిధిని వెచ్చించుటకు మోమ ప్రాంతములయందలి ఆంధ్ర ప్రముఖులనే స్థానికసంఘముగ నియమించిరి. మోమ ప్రదేశములలో దెవరెట్టి బాధలకు గురి యగుచున్నదియు, వారి కేవిధముగ సహాయమొనర్ప వలసినదియు నిర్ణయించుటకు వీరికంటె అర్హులు లుండరు. ఇంతవరకును వసూలైన మొత్తమున కు 20 వేలను రాట్నపు పరిశ్రమను ప్రోత్సహించుటకును, 30 వేలను బట్టలు కొని, మరీ అవస్థపడుచున్న బిరుపేదల కొసగుటకును, మిగిలినది మోమబాధితులకు వైద్య సహాయమునకును వినియోగించుటకు నిశ్చయింపబడెను. వారి సందర్భములను ఆ జిల్లాలయందు తయారైన చేనేత బట్టలనుమాత్రమే కొనెదరని నమ్మెదము. ఈ మోమ ప్రాంతములలో చేనేత పరిశ్రమికులు వేలకొలదిగ గలరు. ప్రస్తుతము వృత్తులు లేక పోవుటచే, వారుగూడ మోమమునకెరయై, ఇతర రైతులతోను పాటుగ జనముతోను సమానముగ బాధపడవలసి వచ్చుచున్నది. మోమ మోమనివారకు చేనేతబట్టనే కొనునెడల- పేదలకు గుడ్డ నొసగుటయె గాక- చేనేత పనివారలకు గూడ తిండిపెట్టిన వారయ్యెదరు.

ఇటులనే స్థాయి సంఘమువారు మోమ నివారణకు రాట్నపరిశ్రమను ప్రోత్సహింపదలచుటగూడ ప్రశంసనీయము. రాయలసీమ ప్రత్తిపంటకు పుట్టినిల్లు. అచటి ప్రత్తిని స్థానికముగనే నూలుగను బట్టలుగను తయారుచేయు నవసతులు కల్పింపబడిన యెడల, అచటి ప్రజలకు నిజముగ మోమబాధయుండదు. వర్షములు లేక పైరులు పోయినను, ఇతర ప్రాంతములనుండి ప్రత్తి దిగుమతి చేసుకొనియైనను వారు వృత్తులు నిలుపుకొనగల్గుదురు. శ్రీ ప్రకాశం పంతులుగారు పలుమారు హెచ్చరించినట్లు, రాయలసీమలో పరిశ్రమల నెలకొల్పుటయే, మోమ దేవత నటనుండి శాశ్వతముగ నెడల నడచుట కాయుధము. రాట్నము, చేనేత పరిశ్రమలకంటె రాయలసీమ కనుకూలమైన పరిశ్రమ మరియొకటి లేదు. కనుక, ఆంధ్రదేశము నందలి ప్రజలును స్థానికసంఘములును గూడ, నీ నిధికి వెంటనే విరివిగ సహాయమొనర్చి, అధ్యక్షుని విజ్ఞప్తిని సఫలపరచి, తమ ధర్మమును నిర్వహించెదరని ఆశించుచున్నాము.

శ్రీమతి ఈ. రత్నమాంబగారి వైశేషము

బెజవాడ, జూలై 27:—

ఈడ్పుగంటి వంకటరత్నబాంబగారిని అరెస్టుచేసినందుకు నిన్నటిరోజున బెజవాడ సబుకలెక్టరుగారివద్ద హాజరుపట్టగా పోలీసు వారంటులేకుండా అరెస్టుచేసినందులకుగాను అరెస్టు ఇన్గిలు అని చెప్పుచు రత్నమాంబగారిని వదలివేయుచూ బాబ్బుం తజవాబు జారిమీద కోర్టుకు హాజరుకావలసి నదని చెప్పిరి. (స్వ. వి.)

బొంబాయి సెంట్రల్ కేసు

అలహాబాదు హైకోర్టులో విచారణ

అల్లాహాబాద్, జులై 28:—

న్యా॥ కాలిస్టర్, న్యా॥ ఆల్సప్ గారలు అలహాబాదు హైకోర్టులో ఇవాళ బొంబాయి సెంట్రల్ కోర్టు ధిక్కారపు కేసును విచారణకు తీసుకున్నారు.

గవర్నమెంటు అడ్వొకేటు కోర్టువారి కిల్లా తెలుపుకున్నాడు:—అలహాబాద్ హైకోర్టువారి వైఖరి అనే శీర్షికను "వెస్టర్ నోట్సు"లో 1943 ఏప్రిల్ 23 వ తేదీన అలహాబాద్ హైకోర్టును గూర్చి వ్రాసిన వ్యాసం కోర్టుధిక్కారసేరం క్రింద ఎందుకు పరిగణించరాదో తెలుపవలసిందిగా న్యాయమూర్తులు మే 10 వ తేదీన బొంబాయి సెంట్రల్ సంపాదకుడు ప్రచురణకర్త అయిన బి. జి. హార్నిమన్ గారికి నోటీసు జారీ చేశారు. ఈ విషయమై అవతల పక్షంవారినుంచి సమాధానం వచ్చిందనీ, అది న్యాయాధికారుల ఎదుట ఉంచబడినదని నాకు తెలిసింది. ఆ ఉత్తరం వ్రాయటం, కోర్టుకు హాజరుగాకపోవటంవల్ల ఏర్పడిన లీగల్ పొజిషనును విచారించుటకు సోమవారం కరకు కేసును వాయిదా వేయవలసిందిగా కోరుచున్నాను.

బొంబాయిలోవున్న ప్రతివాదిపై విచ్ఛేదనేరానికి చర్యకై కోనటానికి అల్లాహాబాద్ హైకోర్టుకు జ్యూరిస్‌డిక్షను లేదని ప్రతివాదులు సదరు లేఖలో తెలుపుకున్నారు.

న్యా॥ ఆల్సప్:—రెస్పాండెంటు కోర్టుకు రాకపోతే అతనిపై నేరమారోపించటమే సాధనం చెయ్యవలసింది. ఇది కొంతవరకు క్రిమినల్ ప్రొసీడింగ్సు అవటంవల్ల రెస్పాండెంటు కోర్టులో హాజరైయుండాలని ఇతర కేసుల్లో వంటనే రెస్పాండెంటు హాజరైనవిధంగా తక్కువ అని గవర్నమెంటు అడ్వొకేటు సమాధానం ఇచ్చాడు.

న్యా॥ కాలిస్టర్:—స్వయంగా వచ్చి హాజరవమని రిజిస్ట్రారు స్పష్టంగా వ్రాశారా?

గవర్నమెంటు అడ్వొకేటు:—అవును. అల్లాగే వ్రాశాడు. నోటీసు జారీఅయిన వెంటనే ప్రతివాదులు హాజరుగానిపక్షంలో వెనుకటి న్యాయాధిపతులు కేసును ఆధారవిచారించలేదు. తిరిగి నోటీసులు జారీచేశారు. ఈ సందర్భంలో ప్రతివాదులు నోటీసును పుచ్చుకున్నారు. అంతేచు న్యాయమూర్తులు వచ్చే సోమవారంవరకూ కేసు వాయిదా వేశారు.

పోలెండు-రష్యా మైత్రి షరతులు

—(*)—

క్రొత్త పోలెండుప్రధాని ఉపన్యాసం

లండను, జూలై 28:—

క్రొత్త పోలెండుప్రధానియైన ప్లానిస్లామిడో లాయిజిక్ గారు నేడు లండనులో ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

రష్యాతో పోలెండుకు తిరిగి మైత్రి ఏర్పడవలెనని నేను కోరుచున్నాను. రష్యాలో పోలెండు వారు చాలామంది ఉన్నారు. వారిలో కొంతమందిని రష్యా నుంచి పెడలివచ్చుటకు రష్యా ప్రభుత్వము అనుమతించి నారని పంపివేయవలెను. ఇంకను రష్యాలోనే మిగిలియుండెడివారి యోగక్షేమముల విషయమై రష్యాప్రభుత్వం శ్రద్ధవహించవలెను. అటితగా రష్యాచేసిన యెడల స్టాలిను సద్భావమును చూపించినట్లుగా గ్రహింపబడును. పోలెండుకు రష్యాకు తిరిగి మైత్రి ఏర్పడగలదు. అట్టిమైత్రి యీఉభయ రాజ్యాలకు చాలా అవసరము. అంతేకాదు యూరోపుఖండములోని అంతర్జాతీయ వ్యవహార సంబంధములను కట్టుదిట్టము చేయుటకు కూడా అట్టిమైత్రి చాలా అవసరము.

విమాన ప్రమాదం

పుడుబండ్ల హోటలు అవరణలో పడెను

మదరాసు, జూలై 29:—

ప్రయాణీకులతో విమానం, మదరాసు ఫ్లయింగ్ క్లబువారికి చెందినది, 7-15 గ. రాయపేట పుడుబండ్ల హోటలు ఆవరణలో ఒకబోబ్బరి చెట్టుపై పడెను. చెట్టువిరిగి శిథిలమైపోయినది, విమానం దానిపైబడుటచే అగ్నిప్రమాదం కలుగలేదు. విమానం కొబ్బరిచెట్టుకి తగలకుండా పేరొక పెద్దవృక్షానికి తగిలి ఒకతక్కు పూర్తిగ విరిగెను.

ఎస్. ఎస్. చెట్టియారు వైమానికుడు మరియు ఇద్దరు ప్రయాణీకులు తప్పించుకొనిరి. ఆతడ్కు చిన్న గాయములు మాత్రమే బహుచేయుచున్నాడు. తాను చదువుకొన్న ప్రాథమికపాఠశాల ఎదురుగ పడుట యాదృచ్ఛికమని తాను చెప్పెను. ఇంజను చెడిపడినదని అతడు చెప్పెను. ఈ విమానము ఫ్లయింగ్ క్లబులవారి యీ హోటలుపైన అకస్మాత్తుగ పడుటవలన ఎగురుట నిలిపివేయవలసి వచ్చినట్లు మూడవవారు చెప్పుచున్నారు.

భారత శాసనసభ

ఆహార పదార్థముల కొనుగోలునుగురించి చర్చ

ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, జూలయి 28:—

నేడు భారత ఎసెంబ్లీ సభలో భూటాలగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు వాణిజ్య, సివిల్ సప్లయిశాఖ సభ్యుడగు సర్ అజిజుల్ హక్కుగారు రిట్లు చెప్పిరి:—

28 కోట్ల 60 లక్షల కజముల స్టాండర్డుబట్ట రాష్ట్రములకు సప్లయి చేయబడెను. ఈ సప్లయిలు శీఘ్రముగా పెరుగుచున్నవి. 115 కోట్ల కజముల బట్టకు ప్రభుత్వమువారు ఆర్డరిచ్చిరి. ఈ బట్టను 1944 సం॥ జనవరివరకు సమానాయితీదారులలో మిల్లులవారు అంగీకరించలేనందుగాయున్నబట్ట మార్కెటులోనికి వచ్చును గనుక ప్రజలకు యిబ్బంది తప్పదు. జరుగుచున్న 6 నెలకు యెక్కువ బట్టకై ఆర్డరీయవలసిన అవసరము లేదు. అనుబంధప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగుచు, దాచబడినవరకు చాలాయున్నట్లు సూచనలు కలవని సర్ అజీజ్ గారు చెప్పిరి.

ప్రత్తి కంట్రోలును నిరర్థక మొనరించుటకు మిల్లుయజమానులు, వర్తకులు యేళ్ళనుసుచున్న సంగతి ప్రభుత్వమువారికి తెలియునా యని జవ్వాదాసు మెహతాగారు అడగా, మిల్లు పారిశ్రామికులు, ఇతరులు సంపూర్ణముగా ప్రభుత్వమువారికి తోడ్పడుచుండుటచేత, అట్లు జరుగుచున్నదని తాను తలపడనియు, ఒకవేళ పారిశ్రామికులు ఇతరులు అడ్డతగులుచో చర్యకైకొనుటకు ప్రభుత్వమువారు సిద్ధముగా నుందురనియు సర్. అజీజ్ గారు చెప్పిరి.

పెగ్గింగు ఆక్టుపై ఉత్తర ప్రత్యుత్తరములు

భూటాలగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఖండాంతర భారతీయ శాఖ సభ్యుడు డా॥ ఖరేగారు రిట్లు చెప్పిరి.

పెగ్గింగు శాసనముపై భారత ప్రభుత్వమువారికిని యూనియనుకు ప్రభుత్వమువారికిని జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు రహస్యమైనవి. ఈ ఉత్తర ప్రత్యుత్తరములను గూర్చియు ఇందు విషయమై భారతీయుల అభిప్రాయమును గూర్చియు బ్రిటిష్ ప్రభుత్వమునకు తెలియజేసితిమి. ప్రతీకారచర్యకైకొను విషయము విచారణయందున్నది.

పెగ్గింగ్ ఆక్టువిషయమై సభలో సమగ్ర చర్చ జరుగనుండుటచేత, ఉత్తరప్రత్యుత్తరములలో కొంతభాగమైనను సభ్యులకు తెలుపవీలగునాయని యడుగగా, ఉత్తరప్రత్యుత్తరములలో నన్నిభాగములు రహస్యమైనవేయని డా॥ ఖరేగా రనిరి.

పెగ్గింగు ఆక్టుద్వారా యిదివరకు భారతీయులవశమునన్న ఆస్తి అన్యాక్రాంతం కాగలదు. క్రొత్త ఆస్తి సంపాదించుకొనుటకు మాత్రము వీలులేదు. అని భూటాలోపాధ్యాయగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఖరేగారు చెప్పిరి.

ఖండాంతర భారతీయ సమస్యపై ఇండియా ప్రభుత్వమువారికిని భారత ప్రజలకును ఏకాభిప్రాయము కలదు. ముందుచర్య విషయమై ఎల్లుండి జరుగు చర్చకై యెదురుచూచుచుందును. అని డా॥ ఖరేగారు చెప్పిరి.

నవల్ రాయ్:— ఏమియు చేయకుండు ప్రాతపద్ధతినే ప్రభుత్వమువా రవలంబించుచున్నారా?

డా॥ ఖరే:— చేచియుండి చూడుడు.

మలయా, బర్మా భారతీయులు

జపాను ఆక్రమిత దేశముల యందలి భారతీయుల విషయమై భూటాపాధ్యాయగారడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగుచు డా॥ ఖరేగా రిట్లు చెప్పిరి:—

మలయాలో (సింగపూరు సహా) 7 లక్షల 45 వేల సివిల్ ప్రజలు, బర్మాలో 5 లక్షల ప్రజలు వదలివేయబడిరని అంచనా వేయబడినది. వీరి విషయమై సంగతులు తెలుపుభాధ్యత జపానీయులు ప్రభుత్వమునకైనన్నది. ఇంతవరకు మేము 7662 ప్రశ్నలు పంపితిమి. 1164 ప్రశ్నలకు ప్రత్యుత్తరము వచ్చెను. ఎంతమంది బర్మాశరణార్థులకు భారతదేశములో పనులు కల్పింపబడెను విషయము కనుగొను సంస్థ చేర్పరుచుపని యిప్పుడు జరుగుచున్నది. గత సంవత్సరమున యితర దేశములనుండి వచ్చిన భారత శరణార్థుల నిమిత్తమై 143 లక్షల రూపాయలు వెచ్చింపబడెను. ఈ సంవత్సరము యిట్టి శరణార్థులకును శీఘ్ర ఆక్రమిత దేశములలో నిలిచిపోయిన శరణార్థుల కుటుంబములకును ఒక కోటిరూపాయలు ప్రత్యేంపబడినవి.

అహారపదార్థముల కొనుగోలు

నూనెగింజలు రూపాయలకుమించి ఇవ్వగూడదని ప్రభుత్వమువారు ఆహారధాన్యములకు కొనదలచిన మేజర్ జనరల్ ఫుడ్ గారిచిచ్చిన ప్రకటన విషయమై నిరాశాగారు ప్రశ్న వేయగా జరుగుచున్న సభ్యుడగు సర్. అజీజుల్ హక్కుగారికిని ప్రతిపక్షపక్ష సభ్యులకును వాగ్వివాదము జరిగెను.

ప్రజలకు బుద్ధిపూర్వకముగా హాని కలుగకుండ, భారతదేశములో సందు లున్నవారు కిలో 100 రూపాయలుగా నూనె గానియని జవ్వాదాసు మెహతాగారడిగిరి.

మేజర్ జనరల్ ఫుడ్ గారు పై ప్రకటన చేసినప్పుడు ప్రభుత్వమువారి కట్టియుద్దేశ్యము నిజముగా నుండెను గాని, ప్రభుత్వమువారు మార్కెటులోనికి వెళ్లినప్పుడు ఉన్న తత్స్థానములలో నున్నవారి చర్యల మూలకముగా సరుకు దాచుబడిన విషయము నిజము కాదా? అని ఐరోపియపార్టీ సభ్యుడగు స్విట్టుగారడిగిరి.

దాచబడిన సరుకు కెంతగా నున్నదో అని చాలామంది సభ్యులు ప్రశ్నింపగా, దానిని అంచనా వేయుట కష్టమనియు, ప్రభుత్వమువారి ప్రాతిపదిక ప్లానుకు అన్నివిధముల ఆటంకములు కలిగింపబడెననియు ఎవరిందుకు కారణభూతులైరి, ఎందుకు వారట్లు చేసిరి అను విషయములపై యిప్పుడు నిర్ణయము చేయుట దేశమునకు క్షేమము కాదనియు సర్ అజిజుల్ గారు చెప్పిరి.

తూర్పుప్రాంతమున నియమములు తొలగించుటచేత, బెంగాలుకు యెక్కువ సప్లయిలు అందినవి. జూన్ 15 తేదీవరకు ఇండియా ప్రభుత్వంవారు 9,97,000 టన్నుల ఆహారధాన్యములు కొనిరి. వీనిలో బెంగాలుకు 1,22,000 టన్నులు, యితర రాష్ట్రములకు 6,49,000 టన్నులు పంపబడినవి. అని సర్ అజిజుల్ గారు చెప్పిరి.

అబ్దుల్ గనీగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు, వివిధప్రాంతములకు తగిన కార్యవిభాగమును ఆహారశాఖవారు నిరంతరముగా పునర్విచారించుచుండి రనియు తూర్పు ప్రాంతములో ఆహారపదార్థములపై నిషేధము తొలగించినప్పుడు ఆ పద్ధతి ఆ ప్రాంతమునకు మాత్రము తగియుండెననియు, సాధారణముగా బీహారులో గోధుమ బియ్యంపంట తగినంతగా లేకున్నను 1943 సంవత్సరంలో పంటలు బాగుగా పండుటచేత జరుగుచున్న సంవత్సరమున బీహారు ఎగుమతి చేయగలరాష్ట్రముగా తలపబడెననియు సర్. అజిజుల్ హక్కుగారు చెప్పిరి.

ఎగుమతుల దిగుమతుల కంట్రోలు

ఎగుమతి, దిగుమతి వ్యాపార కంట్రోలు చట్టము విషయమై సదస్యులయిగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు సర్. అజిజుల్ హక్కుగారు రిట్లు చెప్పిరి:—

వీలైనప్పుడెల్ల, రాబోవు నియమ నిషేధముల విషయమై వర్తకులకు తగినంత ముందుగా తెలుపబడుచున్నది. కాని శీఘ్రమేమనగా శీఘ్రముగా చర్యకైకొనవలసి వచ్చినప్పుడు, త్వరగా చర్యకైకొను హక్కు ప్రభుత్వమువారి కుండవలెను.

ప్రజలకు అత్యవసరముగా కావలసిన వస్తువులనే దేశములోనికి దిగుమతి కానిచ్చుచున్నాము. రవాణాలు చేయుటకు లభించే నౌకలను బట్టియు, ద్రవ్యచెలామణీ విషయమై వీలైనకట్టుదిట్టములు చేయుటకును దిగుమతి కంట్రోలు విధానము నవలంబించుచున్నాము.

ఎగుమతుల విషయమున, ఆర్థిక యుద్ధసూత్రములను పరిగణించుచున్నాము. మరియు, మన సివిలియను ప్రజలకును, యుద్ధావసరములకును యెంతకావలెను, మన అవసరములు తీరినమీదట యెంత ఎగుమతి చేయవలసును అను విషయమునుబట్టి కంట్రోలు నియమములు విధించుచున్నాము. కొన్ని వస్తువులను యెక్కడికీ యెగుమతి చేయరాదు. కొన్ని వస్తువులను కొన్ని ప్రదేశములకు, ముఖ్యముగా సాధారణంగా సప్లయిలకు భారతదేశంపై ఆధారపడుచున్న దేశములకు పంపనిచ్చుచున్నాము. ప్రభుత్వమువారి నియమములకు లోబడి, కంట్రోలు క్రిందనున్నయితరవస్తువుల నమిత్రమండలి, దేశములకు తటస్థదేశములకు పంపనిచ్చుచున్నాము. ఎగుమతు లన్నియు కేంద్ర ప్రభుత్వమువారి కంట్రోలుకు లోబడియున్నవి.

అమెరికా సైనికులకు మాంసం కొనుగోళ్లు

శ్రీ రాంరతన్ గుప్తాగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు సైనస్ గారిట్లు చెప్పిరి:—

భారతదేశమునందలి సైనికులకు ఆవులను, ఎద్దులను పంపుటలేదు. మాంసము పంపుచున్నాము. మాంసము కొనుగోళ్లను రాయలు ఇండియాను సర్వెను ఆర్మికోరువారు ఇండియా ప్రభుత్వ ఉత్తరువుల నమసరించి గావించుచున్నారు. ఈఉత్తరవులు వ్యాపారయత్నమునందున్న పశువులకు కొనరాదు. సైనికులు పశువులను విస్తారముగా కొనుటవల్ల వ్యవసాయ సంబంధమగు యిబ్బందు లేర్పడలేదు. పూర్వంకంటె యిప్పుడు పశువులకొరత యెక్కువగా లేదు. పంజాబు, నీరు, సంయుక్త ప్రభుత్వములవారు తలచుచున్నారు. సంయుక్త రాష్ట్రములలో కొన్ని ప్రాంతములయందు తప్ప తక్కిన చోట్లలో ఎద్దుల కొరతవల్ల ఎక్కువ ఆహారము పండించు ప్రయత్నమునకు ఆటంకము కలుగలేదని నూనె వారు తలచుచున్నారు.

వియోగిగారు: ఇట్టి ప్రత్యుత్తరము వల్ల ప్రజల అనుమానములు తొలగుటకు ఒక్కసారిగా రోజుకు 4 వే. పశువులు మాంసమునకై సంపుచున్నారు. భారతదేశ మంతటా యెన్నిపశువులు సంపబడుచున్నవో మైనారిటీగారు తెలుపలేదు. తెలుపనిష్టము లేనిచో, అందుకు కారణములైన తెలుపవలెను.

సైనస్: దీనిప్రశ్నకు గాను తెలుపవీలు లేదు.

తెల్లనిబియ్యం అమ్మరాదు

మదరాసుకలక్టరు ఉత్తరువు

మదరాసు, జూలై 28:—

మదరాసు కలక్టరుగారు యీ దిగువ నిషేధాజ్ఞ ప్రకటించిరి:—

"బియ్యం అమ్మకం వ్యాపారంగాని మిల్లు దంపుట వ్యాపారం చేయుచున్నవారెవ్వరును ఆగస్టు 15 వ తేదీ తరువాత రెండుసారులు దంపిన బియ్యం మదరాసు నగరంలో విక్రయించరాదు. తమవద్దనున్న అట్టి మిలుపాలిషుడు బియ్యం సరకంతా వెంటనే నాకు ఎరుకపరచి, నా ఉత్తరువు ననుసరించి విక్రయించాలి. ఈ ఉత్తరవును ఉల్లంఘించినవారు మూడేండ్లు శిక్షకుగాని జరిమానాకుగాని రెండింటికిగాని అర్హులగుదురు.

ఎక్కువగానున్న పశువులను అమ్మివేయు పలెనని జాతీయ యుద్ధనంగించారు ప్రచారం చేయుచున్న సంగతి నిజమే నా? భారతదేశములో యెక్కువ పశువు లున్నవా?

సైనస్: మొదటిభాగం విషయమై నాకు తెలియదు. భారతదేశములో అవసరమైన వానికంటె యెక్కువ పశువు లున్నవి.

అనధికారబిల్లులు

హరిజనులకు సమానహక్కులు

అస్పృశ్యులని చెప్పబడువారికి విద్యాలయములలో ప్రవేశించుటకు ఉద్యోగములలో ప్రవేశించుటకు యెట్టి ప్రతిబంధకములు లుండరాదు. వీధులలో నడుచుటకు, బావులు నున్నగానిలో నీరు తెచ్చుకొనుటకు ఇతర సవర్ణులతో బాటు దేవాలయాలలో పూజా పునస్కారములు చేయుటకు అస్పృశ్యులకు హక్కుండవలెను. ఆచారముద్వారా హరిజనులకు గల యిబ్బందులను కోర్టులు అంగీకరింపరాదు. నిమ్నజాతులు, అస్పృశ్యులు, హరిజనులు అను పేర్లను నాశనమగుటకు తొలగింపవలెను అనుటలను నేడు భారతఎసెంబ్లీ సభలో ఎన్. గుటోపాధ్యాయగారు ప్రతిపాదించిరి.

అయుధములు ధరించు హక్కు

తుపాకులు మున్నగు ఆయుధములను ధరించుహక్కు భారతీయులందరికి ముఖ్యముగా హిందువుల కొసంగుటకై పండిత నీలకంఠదాసుగారు ఒకబిల్లు ప్రతిపాదించిరి.

సభ్యులకు జీతములు

ప్రస్తుతం భారతఎసెంబ్లీ సభ్యులకు అలవెన్సులిచ్చు పద్ధతి అనేక యిబ్బందులకు కారణమగుచుండుటచేతను, క్రొత్తఇండియా శాసనము ననుసరించి రాష్ట్రములన్నిటిలో శాసన సభ్యులకు జీతము లేర్పాటు చేయుట చేతను, భారత ఎసెంబ్లీ సభ్యులకు గూడ నెలకు 500 రూపాయల జీతము యేర్పాటు చేయవలెనని కోరు బిల్లును పండిత నీలకంఠదాసుగారు ప్రతిపాదించిరి.

మర్చెంటు షిప్పింగు ఆక్టు

ఇండియన్ మర్చెంటు షిప్పింగు ఆక్టును సవరించుటకు మాల్వీ అబ్దుల్ గనీగారు ప్రతిపాదించిన బిల్లును, ప్రజాభిప్రాయమునకు పంపవలెనని డా॥ ఖరేగారు గావించిన ప్రతిపాదనమును సభవారు అంగీకరించిరి. పాడీ యాత్రికుల అలవెన్సులను

మెన్సో గవర్నమెంటరిజర్వుడు ఋతుస్రావం కారణంవల్ల నిలిచిపోయినా, 6 నెలలోపరిచేస్తుంది. ఖరీదు 2/8. వి.పి. 11అ. ఇంగ్లీషులో వ్రాయుడు. విదేశములకు వి.పి.పి. అంగీకరింపబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat
స్టాకిస్టులు:—ఆప్సా అండ్ కో, యువ్ప్లనేడ్, మద్రాసు. జోరీ అండ్ సన్సు, 93 వైనాలబజారు, మద్రాసు.

ఉచితము

మా రేడియం న్యూనోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు 800/-లు గడించుకొనండి ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి, తీగగాను, రేకుగాను చేయదగును. 6 తులాల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు శాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితము. 2(2.111)
NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

సంతాన నిరోధం 'దంపతి-సభ' శాశ్వతనిరోధానికి రు 4/4. తాత్కాలికం రు 1/8.
ఋతు స్రావం, ముఖప్రసవం—'సుంబకి-లేదపి' యంత్రశాలం నుండైనా, ఏ కారణంవల్ల నైనా నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 24గంటలలో చేకూరుస్తుంది. రు.2/12, చికిత్సకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.
సత్తువ 'మదన విలాస రస్యమ్' లోత్పాదిత బలము, క్షీణశక్తిని, తిరిగి చేకూర్చి క్రొత్త రక్తాన్ని పట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.
Kaviraj. M. KAVYATIRTHA (A. P.)
70, Cornwallis St., Calcutta.
స్టాకిస్టులు: మిల్లర్ అండ్ మిల్లర్ 1/157 బ్రాడ్వే, మద్రాస్.

తావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)
FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

నిక్సాల్

డాక్టర్లు ఆమోదించిన టానిక్కు
స్త్రీ పురుషులను ఆరోగ్యంగాను, బలంగాను వుంచుతుంది.
ఇది బలహీనత, నపుంస కత్వములను పోగొట్టి సంసార సౌఖ్యము నొసంగును. ఎంత మాత్రము హానిచేయదు. అన్ని ఋతువులలోను సేవించవచ్చును. యితర సామాన్య బలవర్ధక ఔషధాలకు వలె జీర్ణకోశాన్ని పాడుచేయదు. సాధారణంగా మూడువారాలలో అద్భుత గుణాల నిచ్చును. మీరేఘాండంకి. పెద్దసైజు రు. 3/- చిన్నసైజు రు. 3/4/- పురుషుల మందు వెండి పూత, స్త్రీలమందు బంగారుపూత పూయబడినది. సోల్ ఏజెంట్లు:
NASH & ELLIS,
(3) Prospect Chambers annexe
Fort, Bombay.

ఆయుర్వేద శిక్ష

A Text Book of Ayurveda.
సంపాదకులు:
భిషగ్రత్న డా॥ ఆచంట లక్ష్మీపతి,
బి. ఎ. ఎం. బి. సి. యం.,
రమారమి 4000 పుటలకు మించియుండును. 8 సంపుటములు. 1. సూత్రస్థానము, 2. ఔషధస్థానము, 3. ఆరోగ్యస్థానము, 4. శారీరస్థానము, 5. చికిత్సాస్థానము, 6. శల్యశాలాక్యస్థానము, 7. ప్రసూతిస్థానము - మొత్తము 15 స్కంధములు గలది.
చందాదార్లుఅగుటకు అడ్వాన్సుగా రు 5 లు పంపవలెను. చందా వివరములు - చందాదార్లకు పోస్టుఖర్చులతోసహా 100 పుటలకు రు 1/-. ఇతరులకు పోస్టుఖర్చులు గాక 100 పుటలకు రు. 1/4/-
ఒక్కొక్క సంపుటము తయారుకాగానే వి.పి.గా పంపబడును. అట్టి సంపుటమునకు రు 5 లు, మినహాయించి దానికి వి. పి. గా పంపబడును. 235 పుటలకల భారతీయశిల్పము సిద్ధముగా వున్నది. వెంటనే చందాదారులకు రు 2 లకు వి.పి.గా పంపబడును. ఇతరులకు రు 2/8/-లకు వి. పి. గా పంపబడును. కొద్దిప్రతులే అచ్చువేయుచున్నందున వెంటనే రు 5/- చొప్పున చందాదార్లుగా చేరవలెను. సంపాదకులు,
ఆయుర్వేదశిక్ష,
సర్కులు మైదానం, గవర్నరుపేట, బెజవాడ.

"లివరెక్స్"
పిల్లల కడుపులో బల్లపోటు

హిందూపూరు తాలూకా ప్రజల దుస్థితి

బెల్లంతిని నీళ్లు త్రాగుచున్నారు

పెనుగొండలో రేషనింగు

(మా విలేఖరులవద్దనుండి)

హిందూపురం, జూలై 26:— ఈ తాలూకాలో పేదప్రజలు తమ నిత్య జీవనానికి కావలసినఆహారపదార్థములు దొరకక చాలా కష్టపడుచున్నారు. ఈ తాలూకాలోని చాలాగ్రామాలలో బియ్యం, రాగులు మొదలైనవి బొత్తిగా లేవికారణాన ఆ గ్రామాల ప్రజలు హిందూపురానికి ఆహారపదార్థములు కొనవస్తున్నారు. తుపురులో బజారులో బొత్తిగా బియ్యం, రాగులు దొరకవు తాలూకాఫీసుద్దమాత్రము వీరికి అర్థరూపాయకు 2 నేర్లవంతునబియ్యం దొరకుచున్నవి. అదియు సాయంత్రము 4 గంటనే పుమాత్రము విక్రయిస్తున్నందున ఈ పురప్రజలకే సరిగా బియ్యము దొరకుటలేదు. ఇక పల్లెప్రజల అగచాట్లు చెప్పతరమ కాదు.

ఈ తాలూకాలోని గ్రామాల్లో పంచారము చేస్తున్న ఒక ప్రముఖుడు గ్రామప్రజల జీవనాన్ని ఈ రీతిగా తెలుపుచున్నాడు.

ఈ గ్రామాల్లో బొత్తిగా ఆహారధాన్యములు దొరకుటలేదు. ప్రజలకు సరియగు కూలిపనులు పహితము దొరకుటలేదు. ఒక వేళ దొరికినను వారికి వేళకు సరిగా ఆహారపదార్థములు చిక్కుట దుర్లభమయినది. పలువురు ప్రజలు బెల్లము కొని దానిజతకు ఏదైనా పప్పుదినుసులను తిని కాలము పుచ్చుకొనుచున్నారు. ఈ బెల్లము తినడమువలన నీరు ఎక్కువ త్రాగవచ్చునట! గ్రామప్రజలు తమకు దొరికిన ఆహారాన్ని తినటంవలన చాలా రోగాలకు పాల్పడుతున్నారు. ఈ తాలూకాకు చుట్టుపట్ల గల మైసూరు ప్రభుత్వమువారి గ్రామాల్లో ఇదివరకే కలరా, ప్లేగులతో ప్రజలు బాధపడుచున్నారు. ఆ రోగాలు ఈ తాలూకా ప్రజలకు వ్యాపించునేమో యని బీద ప్రజలు చాలా భయపడుచున్నారు.

పెనుకొండలో రేషనింగు

పెనుకొండ, జూలై 26:— ఈయూరియందు 20 వ తేదీనుండి రేషనింగ్ పద్ధతి అమలునం దుంచబడినది. ప్రతి షికి 1 దినమునకు 1½ శేరు వంతున ప్రతి యుద్యోగస్థుని కుటుంబమునకు 1 వారమునకు రేషనింగ్ నిర్ణయించినారు. ఆరీతిగా గడచినవారము యిచ్చినారు. మిగతవారు ప్రతిదినము తాలూకా ఆఫీసుకుపోయి 1 రూపాయకు బియ్యమును తెచ్చుకొనుచున్నారు. బియ్యము యివ్వడంలోకూడా భేదము చూపబడుచున్నది. యిక్కడికి హిందూపురంనుండి రెండురకముల బియ్యము (బెజవాడ, తాడేపల్లి) వచ్చుచున్నవి. 1 వ రకం 1 రూపాయకు 3½ శేర్లు 2 వ రకం 1 రూ. 3¾ శేర్లు యివ్వబడుచున్నవి. మొదటిరకం బియ్యము, రేషనింగ్ కార్డులు యివ్వబడినవారికి మాత్రమే, యివ్వబడుచున్నవి. మిగతవారికి 2 వ రకము యివ్వబడుచున్నవి.

జిల్లాకలెక్టరుగారి ఉత్తర్వు ప్రకారము లైసెన్సుపొందిన బియ్యపు వర్తకులు, తాలూకా కచేరి ఆవరణమున అమ్ముచున్నారు. స్థానిక కో-ఆపరేటివ్ స్టోర్సు వారుగూడా తాలూకా ఆఫీసునందే అమ్మవలెనని ఉత్తర్వు చేయబడినది.

నిన్నటిదినం కిరసనాయిల్ ప్రతిమనిషికి 3 శేర్లు (0-8-6)కు, రాగులు 4¾ శేర్లున్న తాలూకా ఆఫీసునందు సబ్‌కలెక్టరుగారి సమక్షమున అమ్మబడెను.

కంట్రోలు

సబ్‌కలెక్టరు శ్రీ ఎ యస్. నాయక్ ఐ. సి. యస్ గారు ఇంజినీరింగ్ నమోదించిన బియ్యము రూపాయకు 3¾ శేర్లు, ఢిల్లీగోధుమలు బియ్యము 3 శేర్లు రాగులు 2 కన్నులు రూపాయకు 4¾ శేర్లు అమ్మవలెనని ధరలు నిర్ణయించి, యుత్తర్వువేసిరి. ఈ రీతిగా గడచిన గురువారం ఈ తాలూకా సోమందేపల్లిలో సబ్‌మేజస్ట్రేటు పోలీసు సిబ్బందితోవెళ్లి అమ్మకాలు చేసిరి. నిన్నటిదినం శుక్రవారము ఈ యూరిసంత రోజు. ఈ కంట్రోలు చేయడంచేత బియ్యం, రాగులు, జొన్నలు రాలేదు.

విజయనగరంలో బియ్యంసమస్య

విజయనగరం, జూలై 26:— నిన్నటి సాయంకాలం స్వరాజ్యమైదానములో విజయనగరంలో బియ్యం కొరతిగా ఉండటంచేత పురపాలక సంఘాధ్యక్షుని ఆధ్వర్యంలో డా॥ బి. వి. సంజీవరావుగారు ఒక బహిరంగసభ సమావేశపరచిరి.

అధ్యక్షులు ఆహారపదార్థములను గూర్చి మాట్లాడుచు, ధాన్యమునుంచి విశాఖపట్టణంలోలా తక్కువ అనియు, విజయనగరం తాలూకాలో బొత్తిగా తక్కువపంట అవటంవల్లను, ఇప్పటి కంట్రోలువలన దాన్యం సమస్య బహు దిగ్భ్రాంతి కలిగించినదని చెప్పి, మిత్రులు శ్రీయుతులు కొలిపాక రంగనాథాచార్యులు ఎమ్. ఏ యల్ యల్. బి గారు మాట్లాడుచు దళారీలవల్లనే ధరలు అధికమగుచున్నవనియు, అందువల్ల ఒకవిల్లా రావ్ గారు దేశమంతా చేయబడుచున్నట్టే ఇక్కడ పరిపూర్ణమైన పంపకము ఏర్పడి ఈ ఆందోళన కొంతివరకైనను తగ్గునని తెల్పిరి.

బియ్యం సరఫరా చక్కగ నేర్పడుచున్నదనియు, కో ఆపరేటివు స్టాపింగ్‌లద్వారా బియ్యం విక్రయించబడుచున్నదనియు, రేషనింగ్ ప్రత్యేకింగ పేరాలు స్థాపించవలెనని ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించగా సమావేశము ముగిసినది.

సోంపేట తాలూకా బర్మా కాందిశీకుల ఇబ్బందులు

సకాలంలో సహాయం అందడంలేదు

బారువ, జూలై 27:— బారువ కాందిశీక రక్షణసంఘం కార్యదర్శి శ్రీ కె. నరసయ్యగారి కిట్లు వ్రాయుచున్నారు:—

విశాఖపట్టణంజిల్లా సోంపేట తాలూకాలో సుమారు ఎనిమిదివేలమంది బర్మా కాందిశీకులు గలరు. రెండు నేలకుపైగా యీ తాలూకా నివాసులు బర్మాలో వుండిపోయిరి. మొత్తము పదివేలమంది స్త్రీ పురుషులకు యీ కాందిశీకసమస్య ఏర్పడినది. వీరిలో యేకొద్దిమందియో యీ తాలూకాలో ఏర్పఱచిన కరువుపనులలో పనిచేయుచున్నారు. రోడ్డుపనులు చేసినవారికి స్వల్పతము యిచ్చుచున్న రోజువారీ కూలి చాలకున్నది. వీరికి నివాసయోగ్యమగు వసతిగృహములు లేవు. వీరికి కంట్రోలుధరలకు ఆహారపదార్థములు దొరకుటలేదు. స్త్రీలకు ప్రసూతి సెలవులు లేవు. ఇది యిట్లుండ అధికారులు యే కొలది కాందిశీకులలో ధనసహాయము చేయుచున్నారు. ఒకసెంటు జమిందారీ భూమిగల కాందిశీకునకు లభించిన ధనసహాయము చేయుటలేదు. మొదటి సర్వాయరు ధనసహాయముపొందిన కాందిశీకుడు తిరుగ ధనసహాయ దరఖాస్తుపెట్టినను ఉద్యోగస్థులు సంజూరు చేయుటలేదు. ఇండియా గవర్నమెంటువారి ధనసహాయ ప్రణాళిక సరిగా అమలు జరుపబడుటలేదు. మద్రాసు గవర్నమెంటువారు కాందిశీక రైతులకు వితరణలకు మంజూరుచేసిన ధనసహాయముకూడా జరగలేదు. నివసించుటకు యిండ్లులేనివారికి ఎట్టివసతి ఏర్పాటులు చేయబడలేదు. గవర్నమెంటువారు కాందిశీకులకుచేసిన పాకపథకములు యీ తాలూకాయందు అమలుజరుగుచుకపోవుటచే అనేకమంది శరణార్థులు ఆర్థిక యిబ్బందులకు గురియై బాధపడుచున్నారు. బర్మానుండి తిరిగి వచ్చిన గవర్నమెంటు గార్డులు కూడ సకాలములో ప్రభుత్వమువారి ధనసహాయము పొందలేకుండా యున్నారు.

పా॥ గోదావరిజిల్లా హరిజన బాలికా వసతిగృహం

ఏలూరు, జూలైయి 26:— పా॥ గోదావరిజిల్లా హరిజన బాలికా వసతిగృహ సాంవత్సరిక సమావేశము నన్నయ సాయంకాలం వసతిగృహ భవనమందు శ్రీ చదలవాడ చక్రధరరావుగారి అధ్యక్షతన జరిగెను. వసతిగృహ కార్యదర్శి కుమారి సత్యవతి వేదికపై సమావేశమునందు పెట్టుచూ, కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ గారు వసతిగృహము ఈ సంవత్సరము గత జూను 15-వ తేదీని తెరువబడినదనియూ, గత సంవత్సరమువలెనే ఏ యేడుకూడ 30 మంది బాలికలకు వసతిగృహమందు వసతి యివ్వబడినదనియూ గతసంవత్సరము మొత్తము రు 2,416-4-1 ఖర్చయినదనియూ, అవి బాలిక 1-3 సగటున రు 80-8-0 ఖర్చయినదనియూ జెప్పిరి. వసతిగృహమునకు యేలూరు పురపాలక సంఘమువారొసంగిన 1,200 గజముల స్థలము దీసంవత్సరము భవనము నిర్మింపఆలోచన మున్నదనికూడ తెల్పిరి. తదనంతరము హాస్టలుని వేదిక, జమా ఖర్చులు, ఆడిట రిపోర్టు అంగీకరింపబడెను. వసతిగృహము ఈ సంవత్సరముకూడ యథాప్రకారము గ్రాంటుల నిచ్చవలసినదని పా॥ గోదావరిజిల్లా బోర్డువారు, యేలూరు, పాలకొల్లు పురపాలక సంఘములవారిని కోరుటకు తీర్మానింపబడెను. (స్వ. వి.)

విజయనగరం మునిసిపలు సంఘం

విజయనగరం, జూలై 26:— మొన్నటి సాయంకాలం విజయనగరం పురపాలకసంఘ ప్రత్యేక సమావేశము డా॥ బి. వి. సంజీవరావు ఎమ్. బి. బి యస్ గారి అధ్యక్షతను సమావేశమయ్యెను. అంతకంతకును ఆహారపదార్థముల ధరలు పెరుగుటవలన మ్యూనిసిపలు సిబ్బంది ముఖ్యముగా పాకీపనివారు ఎక్కువగా లేక ఇబ్బందిని తెలుపుటచే ఇప్పటివరకు ఇచ్చుచున్న రు.4-8-0 కాక మరి రు.2/- కరువు అలవన్సు హెచ్చింపుటకు తీర్మానించిరి. (స్వ. వి.)

సనియు, అందువల్ల ఒకవిల్లా రావ్ గారు దేశమంతా చేయబడుచున్నట్టే ఇక్కడ పరిపూర్ణమైన పంపకము ఏర్పడి ఈ ఆందోళన కొంతివరకైనను తగ్గునని తెల్పిరి.

బియ్యం సరఫరా చక్కగ నేర్పడుచున్నదనియు, కో ఆపరేటివు స్టాపింగ్‌లద్వారా బియ్యం విక్రయించబడుచున్నదనియు, రేషనింగ్ ప్రత్యేకింగ పేరాలు స్థాపించవలెనని ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానము గావింపబడెను.

రాజమండ్రికి స్ట్రాతీ గారి రాక

సెంట్రల్ జెయిలు తనిఖీ చేశారు

రాజమహేంద్రవరము, జూలై 26:— ఆంధ్రయిజరు డి. యస్. స్ట్రాతీ గారు, జెఆపాలల ఇనస్పెక్టరు జనరల్ శ్రీ పి యస్. గిల్లుగారు 24 వ తేదీని మాపట్టణము విచ్చేసిరి. ఆనాడే స్థానిక సెంట్రలు జయిలును యినస్పెక్షను చేసిరి.

24 వ తేదీ రాత్రి శ్రీ స్ట్రాతీగారు రామచంద్రపురం వెళ్లిరి. అచ్చట యర్థసహాయార్థము ఆడబడిన నాటకమునకు హాజరయిరి.

25 వ తేదీ సాయంకాలము శ్రీ స్ట్రాతీగారి గౌరవార్థము, స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్‌లో శ్రీ యం.అప్పారావునాయుడుగారు అల్పాహారవిందు నొసంగిరి. (స్వ. వి.)

తిరుత్తనిలో ఆడికృత్తిక తెప్పఉత్సవనిషేధం

తిరుత్తని, జూలై 26:— ప్రతిపాలన నీయారియందలి శ్రీ సుబ్రహ్మణ్య స్వాములవారికి జరుగు చుండెడి తెప్ప ఉత్సవము యీ సంవత్సరముగూడ నేడు 25 తేదీనుండి అయిదురోజులు జరుపబడు అన్ని ఏర్పాట్లు గావింపబడియుండగా తిరుత్తనికి చుట్టుపట్ల సమీప గ్రామములందు మాత్రమే గాక తిరుత్తనియందున కొన్ని కలరాకేసులు తటస్థించి రెండు మూడు మరణములు సంభవించిన కారణమును పురస్కరించికొని చిత్తూరుజిల్లా కలెక్టరుగారు 25-7-49 తేదినుండి ఒక వారమునకు తిరుత్తని శ్రీ సుబ్రహ్మణ్య స్వాములవారి ఉత్సవము లెవ్వియు జరగరాదని నిషేధించుచు జేవాలయాధికారులకు 144 సెక్షను ఉత్తరువులు జారీచేయించిరి. కావ తెప్ప ఉత్సవములు నిలిపివేయబడినవి. (స్వ. వి.)

గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ కార్యదర్శి రాజీనామా

గుంటూరు, జూలయి 24:— శ్రీ గరికిపాటి నేతు మాధవరావుగారు గుంటూరుజిల్లా ఆంధ్రసభ ప్రధాన కార్యదర్శి ఈ విధముగా వ్రాయుచున్నారు. నేను గుంటూరుజిల్లా ఆంధ్రసభ ప్రధాన కార్యదర్శి పదవికి 19-7-49 వ తేదీన గుంటూరులో జరిగిన గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ, అధ్యక్షులకు నా మొక్క రాజీనామా ఇచ్చియున్నాను.

రాయలసీమ చిత్తూరు శరణాలయ సంఘము

ప్రొద్దుటూరు, జూలై 26:— పైశరణాలయ సంఘసభ్యుల సమావేశము 22-7-49 తేదీన శ్రీయుత డాక్టరు యం వెంకటరాయ శర్మగారి అధ్యక్షతక్రింద జరుపబడెను.

కార్యనిర్వాహకసంఘమునకు ఈ క్రింద పేర్లు ఎన్నుకోబడినవి.

శ్రీ కె. రామయ్యశెట్టిగారు, ప్లీడరు, ప్రొద్దుటూరు. (అధ్యక్షులు) శ్రీమతి కె. సుబ్బరత్నమ్మగారు (సూపరింటెండెంటు) శ్రీయుతులు డాక్టరు ఎరుకలరెడ్డి గారు, డా॥ ఎం. వి. ఎస్. శర్మ, కార్యదర్శులు: కొడిమర్రి పిన్నయ్యశెట్టి, కె. నారాయణరావు, వెల్లాల మైనూరయ్య, శ్రీమతి బి అరుంధతమ్మ, యం. సంజీవరాయశర్మగార్లు సభ్యులు. (స్వ. వి.)

కొనరాజు అమ్మయ్యగారికి శిక్ష

నిడుబ్రోలు, జూలై 25:— బాపట్ల ఆడిషనల్ ఫస్టుకోర్టు మాజిస్ట్రేటు జనాబ్ షేఖ్ అహమద్ సాహెబు రు గుంటూరుజిల్లా జాతీయ యూజన సంఘాధ్యక్షులను శ్రీ కొనరాజు అమ్మయ్యగారికి దేశరక్షణచట్టముక్రింద 1 సంవత్సరము కఠినశిక్షను, రు 500/- ల జుల్మానాయును జుల్మానా చెల్లించకపోయిన 6 నెలలు శిక్ష అనుభవించునట్లు నిన్న తీర్పు చెప్పిరి. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ చక్కా సూర్యనారాయణ శ్రేష్ఠి

తుని, జూలై 27:— చక్కా సూర్యనారాయణ శ్రేష్ఠిగారు గారుగారు మైన పక్షవాతంవల్ల యీవారాన్ పార్శ్వాన్న తునిలో చనిపోయారు. వీరికి భార్య పుత్రులు కొడుకులు అయిదుగురు కూతుళ్లు వున్నారు. వీరందరున్నూ గుంటూరులో మరి నివసిస్తున్నారు స్వర్గీయ శ్రేష్ఠి గారు లక్షాధికారి. వీరికి స్వంతిఫార్టరీ గూడా వుంది. వీరు బాంకరు, బ్రహ్మసేవ కంపెనీ యేజంటు. వీరిశవము మంగళవారం ఉదయం పూలేంపుతో శ్మశానమునకు తీసుకొనిపోబడెను. అని ఎం. వీరభద్రరావుగారు తంతివార్తగా పంపారు.

ఆంధ్రదేశ వార్తలు

రాజమహేంద్రవరము

జూలయి 26:— స్థానిక గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీకి చెందిన అన్ని యూనియనుల ప్రారంభోత్సవము యీ నెల 24 వ తేదీని కాలేజి హాలులో జరుపబడెను. శ్రీ యస్. నరసింహయ్యంగారు యం. ఏ. యల్. టి ఇంగ్లీషు భాష - హిందూదేశములో స్థానము అను విషయమును గురించి ముచ్చటించిరి. కాలేజీ ప్రిన్సిపాలు సి. కి. చెట్టిగారు సభకు అధ్యక్షతవహించిరి. (స్వ. వి.)

తిరువతి

జూయిల 27:— దేవస్థాన కమిషనర్ శ్రీ బి. వి. శ్రీహరిరావునాయుడుగారు దేవస్థాన పుష్పతోట సత్రములో స్టోర్సును తెరిచిరి. (స్వ. వి.)

హిందూపురం

జూలై 26:- నిన్నటిరోజున స్థానికవర్తక ప్రముఖులను శ్రీ మూకం రామయ్యగారు తమ షష్టిపూర్తి సందర్భమున సుమారు 2 వేలమంది పేదప్రజలకు అన్నదానము సలిపిరి. (స్వ. వి.)

కురిచేడు

జూలై 27:—కురిచేడులో ఈ మధ్యనే స్టోర్సు కో-ఆపరేటివు యినస్పెక్టరుగారను శ్రీ జంపాల నారాయణమూర్తిగారి కృషివల్ల దౌకధాన్యం డిపో స్థాపించబడినది. శ్రీ కురిచేడు ఆదిశేషయ్యగారిని ప్రెసిడెంటుగాను శ్రీ మహానందచౌదరిని కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు. (ఉ. వి.)

బెజవాడ

జూలై 27:— బెజవాడ తాలూకా గ్రంథాలయసంఘము నూతనకార్యనిర్వాహక వర్గపుటెన్నికలు 26 వ తేదీన గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగెను. అధ్యక్షులుగ శ్రీ కొమ్మా సీతయ్యగారు, కార్యదర్శిగ కొండా కోటేశ్వరరావు, సభ్యులుగ క్రొవ్వ కాశివిశ్వనాథదేవర, నూతక్కి వెంకటకృష్ణయ్య, రావి వాగేశ్వరరావు, ఎన్నుకోబడిరి.

నెల్లూరు

జూలై 26:—నెల్లూరుజిల్లా హిందూ విద్యార్థిసంఘ ఎన్నికలు 24 వ తేదీని జరిగినవి. ఈ క్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నుకోబడినారు.

అధ్యక్షులు కెట్టిక్ ప్రతాపసింగ్, ఉపాధ్యక్షులు డి. వి. రమణయ్య, కార్యదర్శి పి. హెచ్. రమణయ్య, సహాయ కార్యదర్శి పి. రాఘవయ్య, కోశాధికారులు మందూరు లక్ష్మణస్వామి, అండ్ శ్రీనివాసులరెడ్డి, కార్యవర్గ సభ్యులు:—1. బి. వెంకటేశ్వర్లు, 2. వి. సత్యమూర్తి, 3. వి. శ్రీరాములు, 4. యస్. విరాటశెంగు, 5. పి. యల్. యస్. శాస్త్రి. (ఉ. వి.)

నరసాపురం

జూలై 27:—పశ్చిమ గోదావరిజిల్లా జడ్జిగారు సబుకోర్టు, మునసబుకోర్టు తనిఖీనిమిత్తం ఈగ్రామం వచ్చారు.

నిన్నటిరోజున మధ్యాహ్నం జిల్లాజడ్జిగారికి న్యాయవాదిసంఘమువారు తేనీటి విందు గావించిరి. తణుకు మునసబుకోర్టు అసిస్టెంటు పూర్వం నర్సాపురం సబుకోర్టు క్రింద పుండేదనియు, కాని ఇటీవల ఏలూరు నూర్చివరనియు, ఇకముందయినా తణుకు యేరియా, నర్సాపురం సబుకోర్టుకు మార్చించేయేర్పాటు చేయవలసినదిగా జిల్లా జడ్జిని న్యాయవాదిప్రముఖులు అడిగిరి. (స్వ. వి.)

వేటపాలెం

జూలై 25:— ఈనెల 28 వ తేదీన వేటపాలెంలో 20 మంది బాలసంఘసభ్యులు గ్రామములో నగరసంకీర్తన జరిపి రైతు సంఘఆఫీసులో శ్రీ హనీఫ్ (బాపట్లతాలూకా వాలంటరీదళనాయకుడు) గారి అధ్యక్షతను సమావేశం జరిపిరి. ఈసంఘానికి అధ్యక్షురాలుగ కొండా వెంకటసుబ్బమ్మగారు కార్యదర్శిగ పూనా వెంకటేశ్వర్లుగారు, సభ్యులుగ 1. పిండిల తులసమ్మ, 2. పనాగాల రామనీలమ్మ, 3. దండా వెంకటేశ్వర్లు 4. కొమ్మూరి రాజసుశీలమ్మ, 5. కోటి వెంకటమహాలక్ష్మమ్మగార్లు ఎన్నుకోబడిరి. (ఉ. వి.)

తిరుపతి ఆంధ్ర పరిషత్తు

తిరుపతి, జూలై 27:— తిరుపతి శ్రీ వేంకటేశ్వర ఆంధ్ర పరిషత్తుయొక్క సమావేశము మొన్నటి దివము దేవస్థానము పేష్కార్ రావు సాహెబు శ్రీ కే రంగయ్యనాయుడుగారి అధ్యక్షతక్రింద జరిగెను. అందులో ఈ క్రింది పాలకవర్గము యెన్నుకొనబడెను.

అధ్యక్షులు:— దేవస్థాన కమిషనర్ శ్రీ బి. వి. శ్రీహరిరావునాయుడుగారు.

ఉపాధ్యక్షులు:— రావు సాహెబ్ కె. రంగనాయకులుగారు, శ్రీ సి. రామస్వామి రెడ్డిగారు. కార్యదర్శి:— డా॥ పి. టి. జనార్దనరావు, శ్రీ యం. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. పాలకవర్గ సభ్యులు:— శ్రీయుతులు యం. యం. వెంకటాచారి, చివుకుల పుల్లయ్యశాస్త్రి, పాత్రికేది సుబ్రహ్మణ్యశర్మగారు, పి. సుబ్రహ్మణ్యశర్మగార్లు. (స్వ. వి.)

తులం అరవైరూపాయలకు అమ్మినా గూడ చాల చౌకే.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి
కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను." —కాంగ్రెస్, ఢిల్లీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సందేహానివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిట్ శాహూర్ దత్ శర్మ జ్యోతిర్భూషణునకు, భినాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫామాయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిక్," యిటీవల ప్రకటించిది. ఒక మహాపలొల్లవాడు కర్నూలుతిరోండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పూర బాటువున ఒకేసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మజీతో చెప్పెనట. కర్మాజీ ఆ మహాత్ముని దర్శించినదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్పుకొనగల్గితిమి. మీరుకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారము తయారుచేసి, నిరాశచెందిన కేసులలో వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు అయిదు రెండుదినములలోనే పథ్యము, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియశైథిల్యము, నపుంసకత్వము, లావిపోవుట, అకాలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపోర, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలున్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాన్‌విల్లా (మద్రాసు) మహాశక్తిదాత వాడుటవల్ల నాలుమందులలో తనకుగల అపస్మారకము పోయినదని తొలకము 12 పౌలు పెచ్చెననియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, రాజమండ్రి, బొల్మాకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలీ యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వ్రాశ్చిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కే. బి. సి. హెచ్. కుమీమహమ్మద్, రాజాబహదూర్ ఆఫ్ శాలింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడుచున్నారు. దాని ప్రక్రియమూ పేరుతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 తులా స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్లనాళి, 1½ మాష భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పినూరి రేణెర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒక తులం హరతాళంతో, 1½ మాష భీమసేని కర్పూరముతోకల్పి నూరి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులని శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మాషచేర్చి నూరి నాల్గవసారి ఒక తులా స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కర్పూర్ భీమసేని మాషచేర్చి పుటము వేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసార్లు చేయవలెను. అనగా మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరిక్షిపరి "ఇంద్రబాధు" చేర్చి, ఒక ఇనుప పెనుమీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మంగును మెత్తగానూరి, తర్వాత ఒకకుండలోపెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుంచిన పెనుక తీసి శోదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజి చేర్చి). విదేశములనుండి తెప్పించి కొనువారు ఆర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరు ద్వారా గాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

H. O. Shahjahanpur.
Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. P

రాయలసీమకు సహాయము

స్థానిక సంఘాల అధ్యక్షులకు సర్ విజయగారి విజ్ఞప్తి

కాశీ, జూలై 27:—

జిల్లాబోర్డులు మ్యునిసిపాలిటీలు మొదలైన స్థానిక సంఘాల అధ్యక్షులకు ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయ ఆనందగారు యీ రీతిగా ఒక విజ్ఞప్తి ప్రకటించారు.

రాయలసీమ కరువు నిధికి ధనమును సమకూర్చుటకు ఆంధ్రమహాసభ పక్షమున నేను ఆంధ్రదేశంలో సంచారం చేయడంవల్ల వసూలైన మొత్తాలను పత్రికలలో ప్రకటిస్తూనే వున్నారు. ధన రూపంగాను వస్తురూపంగాను యిప్పటివరకు యీనిధికి 70000 రూపాయిలు లభించాయి. ఈనిధికి లక్షరూపాయిలు పూర్తిగా లభించవలెనని నే నాశిస్తున్నానన్న విషయం మీకు తెలిసివుంది. మీరు దయతో సహకారమును సహాయమును చేస్తేగాని నాకోరిక పూర్తిగా కొనసాగదు, గనుక మీరు సాధ్యమైనంత త్వరలో నా మీ సంఘం (మునిసిపాలిటీ జిల్లాబోర్డు వగైరా సంఘాలు) వారిసభను జరపవలెననిన్నీ యీ నిధికొప్ప మొత్తమును విరాళంగా యివ్వవలెనన్న తీర్మానం యీ సభలో ఆమోదించబడవలెననిన్నీ నేను కోరుతున్నాను.

ఈ ధనమంతా పూర్తిగా కరువువల్ల బాధపడుతున్న ప్రజల సహాయం నిమిత్తవే వ్యయపరచబడును. గనుక మీ సంఘంవారు యీనిధికి విరాళము నియ్యడానికి ప్రభుత్వంవారు అభ్యంతరం చెప్పరని నేను నమ్ముతున్నాను.

నే నిటీవల ప్రభుత్వమువారితో దీనిని గురించి మాట్లాడి వున్నాను గనక నే నీలాగు నమ్మడానికి బలమైన కారణమే వుంది.

పాలకొల్లు, నరసాపురం, చీరాల, పేరాల, గుంటూరు, తెనాలి పట్టణాలలోగల స్థానిక సంఘమువారు యీ నిధికి విరాళాలు నిచ్చివున్నారు గనక తక్కిన అన్ని స్థానిక సంఘాలవారున్ను కూడా యింకా చాలా అధికమైన పట్టుదలతో వారి పద్ధతినే అవలంబించి యింకా చాలా పెద్ద మొత్తాలను యిప్పించవలెనని నేను మనఃపూర్వకంగా కోరుతున్నాను. రాయలసీమలోవున్న మన సోదరులైన ఆంధ్రులకు సహాయముచేయడము యీ నిధికి వరకు ధనము నిచ్చినవారికెంత ప్రియమైనదో మీకుకూడా అంత ప్రియమైనదే అని నేను నేరుగా వ్రాయవక్కరలేదు. నా విజ్ఞప్తి మీకు చేరినట్లు మీరు దయతో నా పేర విశాఖపట్నం హాలేసు కాశీ అనే అడ్రెసుకు రెండువంతులు జవాబు వ్రాయగోరుతాను. గొప్ప మొత్తమునకు వక చెక్కు నా మీరు హానరరీ సెక్రటరీ ఆంధ్రమహాసభ రాజమహేంద్రవరం అనే అడ్రెసుకు పంపగోరెదరు. నే నింకను మిక్కిలి కృతజ్ఞుడనుగా వుంటాను.

వసూలైన ధనము పంపకం వివరాలు

కార్యదర్శి ప్రకటన

రాజమండ్రి, జూలై 27:—

ఆంధ్రమహాసభ కార్యదర్శి వెన్నేటి సత్యనారాయణగారు యీ లాగు ప్రకటించారు.

ఆంధ్రదేశంలో సముద్రతీరంలో వున్న జిల్లాలలో సర్ విజయగారి సంచారం పూర్తి అయింది. ఈ జిల్లాలలో మొత్తం 80000 రూపాయలు రాయలసీమ కరువు నిధికి లభించాయి.

మొన్న 25 వ తేదీని అనంతపురంలో స్థానిసంఘసభ జరిగింది. రాయలసీమలో వున్న అనంతపురం, కడప, కర్నూలు, బళ్లారి, చిత్తూరు యీ అయిదుజిల్లాలలోను ప్రతిజిల్లాలలోను వక్కొక ఆత్మసహాయసంఘము వంతున 5 జిల్లాలకు 5 సంఘాలను యేర్పరిచారు. రాయలసీమలో కరువు పట్టిన ప్రాంతాలలో ప్రజలచేత యీ దిగువను తెలుపబడిన పనులను చేయించుటకు యీదిగువను తెలుపబడిన మొత్తాలను ప్రత్యేకించారు.

చేతిరాట్టాలమీద నూలువడకడం రు. 20,000 కేవలం బట్టలులేక కష్టపడుచున్నవారికి బట్టనునుకొని వుచితంగాఇయ్యడానికి రు. 30,000

గోసలకు మందులను, బిడ్డలకు ఆముదము మొదలైనవాటిని యిచ్చేందుకు కొంత మొత్తమును ప్రత్యేకించారు.

ఈ పనులను చేయడానికి వలంటీరుదళమును యేర్పాటుచేయవలసిందని తీర్మానించారు.

బియ్యమును యేధరకు కొంటారో ఆ ధరకే బ్రెయినుచార్జీ మొదలైన యితర ఖర్చులు చేర్చకుండా క్షామపీడితులైన ప్రజలకు అమ్మవలసిందనికూడా యీ సంఘంవారు తీర్మానించారు.

ఆహారపదార్థాలను చౌకధరలకు అమ్మేటకాణాలను యిటువైపుకూడా యీజిల్లాలలో యేర్పరచని జరిగించడమే యీ సంఘంవారి ప్రధానోద్దేశమైవుంది.

మొన్నరాత్రి కార్యవర్గసంఘ సభకూడా జరిగింది. ఈ సభవారు జిల్లాలవారిగా యీ దిగువను తెలుపబడిన రీతిగా ధనములు ప్రత్యేకించారు.

బళ్లారిజిల్లా-నూలు	రు 3000,
వైద్యం,	1000,
ఆముదం	1000,
వలంటీరు	2000,
బియ్యంబస్తాలు	350,
బట్టలు	15000.
అనంతపురం జిల్లా-నూలు	రు 3000,
వైద్యం	500,
ఆముదం	500,
వలంటీరు	1000,
బియ్యంబస్తాలు	150,
బట్టలు	7000.
కడపజిల్లా-నూలు	రు 3000,
వైద్యం	500,
ఆముదం	500,
వలంటీరు	1000,
బియ్యం బస్తాలు	50,
బట్టలు	2000.
కర్నూలుజిల్లా-నూలు	రు 3 00,
వైద్యం	250,
ఆముదం	250,
వలంటీరు	500,
బియ్యంబస్తాలు	100,
బట్టలు	4000.
చిత్తూరుజిల్లా: నూలు	రు. 3000,
వైద్యం	250,
ఆముదం	250,
వలంటీరు	500,
బియ్యం బస్తాలు	50,
బట్టలు	2000.

ప్రచారం చేసేందుకు ప్రత్యేకంగా వక సంఘమును యేర్పరిచారు. దీనికి బి. రామచంద్రారెడ్డిగారు నాయకుడు. వెన్నేటి సత్యనారాయణ, నరసింహదేవర సత్యనారాయణ, చెరుకూరి నరసింహం కే. లక్ష్మీపతిగార్లు యీ సంఘంలో సభ్యులు. వీరు త్వరలోనే రాయలసీమలో అన్ని జిల్లాలలోను సంచారం చేస్తారు. పైని తెలుపబడినరీతిగా ప్రతిజిల్లాలోను యీ పనులన్నీ సరిగా జరగడానికి కావలసిన యేర్పాట్లన్నిటిని చేస్తారు.

పశ్చిమకృష్ణలో ఎన్నికలవివాదలు

పశ్చిమ కృష్ణాజిల్లాలో ఎన్నికల విషయంలో కలిగిన వివాదలనుగురించి విచారణ చేసి సెప్టెంబరునెల మొదటితేదీలోగా తమ నివేదికను పంపేందుకు కార్యసంఘం వారు జి. పున్నయ్యశాస్త్రి పి. వి. సుబ్బారావుగార్లను నియమించారు.

వార్షిక సభ

ఆంధ్రమహాసభ వార్షిక సమావేశమును బళ్లారిలో అక్టోబరుతేదీ 23, 24 తేదీలలో జరిపేందుకు కార్యసంఘంవారు నిశ్చయించారు. ఇంతటితో కార్యసంఘంవారి పని పూర్తిఅయింది. సభ్యులందరు వెళ్లిపోయారు

ఈ నిధికి వసూలు రూపాయలు లభించవలెనని సర్ విజయగారు మనఃపూర్వకంగా కోరుతున్నారు. వారి కోరికను నెరవేర్చుటకు ఆంధ్రులందరున్ను మనఃపూర్వకంగా పూనుకొన ప్రార్థితులు.

ఆగస్టు 1-వ తేదితో లక్ష పూర్తి కావాలి

ఇప్పటికివసూలు మొత్తం రు 67,729

కోశాధికారి ప్రకటన

ఆలమూరు, జూలై 28:—

ఆంధ్రమహాసభ కోశాధికారి నరసింహసేవర సత్యనారాయణగారు యీలాగు తంతివార్తను పంపారు.

సర్ విజయగారు మదరాసు నగరమున వదిలేటంతవరకు యీ నిధికి 64127 రూపాయలు లభించాయి.

దరిమిలా వసూళ్లు

మదరాసు	250-0-0
బందరునుంచి భోగరాజు వేంకటరత్నంగారు	386-8-0
ఆనకాపల్లినుంచి కోటకొండ లింగమూర్తిగారు	546-0-0
బెజవాడనుంచి మంచూరి వెంకటరెడ్డిగారు	1,116-0-0
కాకరపర్తి భగవన్నారాయణగారు, బెజవాడ	227-0-0
గుడివాడ	686-0-0
అనంతపురం	391-0-0
మొత్తం	67,729-8-0

ఛాలా జిల్లాలలో వసూలుచేయబడి మొత్తాలు యింకా ప్రధానకార్యాలయానికి చేరలేదు. ఆగస్టునెల మొదటితేదీని రాయలసీమ దినమును జరిపి ఆరోజున దేశమునలుమూలలనుండి ధనమును వసూలుచేస్తారు. గనుక ఆ ఆఖరిరోజు. ఆనాడు వసూలయిన మొత్తాలతో లక్షరూపాయలున్ను పూర్తి అవుతాయని ఆశిస్తున్నాము.

సంచార సహాయక సంఘం

రాయలసీమలోను, జిల్లాలలోను సంచారం చేసి అవసరమైన అన్ని స్థలాలలోను ప్రజలకు సర్వవిధముల సహాయంచేసేందుకు తగిన యేర్పాటులను చేసేందుకు బి. రామచంద్రారెడ్డిగారి నాయకత్వముకింద ఒక ప్రత్యేక సంఘమును యేర్పాటుచేశారు. ఈ సంఘంవారు యిప్పుడు ప్రతిజిల్లాలోను వున్న కరువు సహాయ సంఘాలతో అధికమైన సంబంధమును కలుగజేసుకుంటారు. సర్. విజయగారు కోరిన రీతిగా యీనిధికి లక్షరూపాయలు వసూలు చేయడం ఆంధ్రదేశంలోని ప్రజలకందరికిన్నీ ముఖ్య కర్తవ్యమై వున్నది. గనుక సర్ విజయగారికి అశాభంగం కలుగకుండా మిక్కిలి శ్రద్ధగా పనిచేయవలెనని వారిని స్థానిసంఘంవారు ప్రార్థిస్తున్నారు.

విద్యార్థుల కర్తవ్యం

గుంటూరు, జూలై 27:—

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు:—

దేశాన్ని ఆహారసంక్షోభం ఆవరించింది. మూలమూలనా కరువులు, కాటకాలు, అంటువ్యాధులు తాండవమాడుచున్నాయి. ప్రత్యేకంగా రాయలసీమలో క్రిందటి సంవత్సరం వర్షాలు లేకపోవుటవల్ల లక్షలాది ప్రజలు పూటగడుపుకూడా తిండిలేక మలమల మాడిపోవుచున్నారు. ఈ కరవు నుండి రాయలసీమప్రజలను మనం రక్షించకపోతే రాష్ట్రంలో అంటువ్యాధులు వ్యాపించడానికి అవకాశమిచ్చి దేశానికే ద్రోహం చేసినవారమవుతాం. కాన విద్యార్థులు, విద్యార్థిసంఘాలు ఆగస్టు 1 వ తేదీన ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయగారు కోరినట్లు "డే" జరుపండి. విద్యార్థులనుండి, ప్రజలనుండి విరివిగా ధనము వసూలుచేసి రాష్ట్రసంఘఆఫీసుకు పంపండి.

వశ్చిమ గోదావరిజిల్లా వాస్తవ్యులకు విజ్ఞప్తి

జిల్లా ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీతుమ్మలపల్లి వీరభద్రరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

రాయలసీమ, కరువునివారణార్థము, యేర్పాటుకాబడిన, సర్ విజయాగారి పర్యటనము, మనజిల్లాలో అవ్యవధిగా తెలుపబడినను జయప్రదముగా జరుపబడెను. రు. 8,272-9-6 వసూలు అయ్యెను. మరియు 400 బస్తాలు బియ్యము, రు. 4,221 రొక్కం విల్లు బేరాలమీద కొంత కమీషను, వాగ్దానము కొబడెను. ఇందులకు తోడ్పడిన వివిధ ప్రముఖులకు మా కృతజ్ఞతావందనములు.

వ్యవధి తక్కువవలన సర్ విజయగారిని, మనజిల్లాలో యొక్కవ గ్రామములకు, తీసుకుని రాజాలకపోతిమనియు, ఎక్కువప్రముఖులను దర్శింపజాలకపోతిమనియు విచారించుచున్నాము. మనము ఇంతవరకు చేసినసహాయము చాల స్వల్పము. లోగడ వాగ్దానము చేసినవారాశను, తదితర గ్రామస్థులను యథాశక్తి ద్రవ్యము వసూలు చేసియు సర్ విజయాగారు నిర్ణయించిన ఆగస్టు 1-వ తేదీని మన జిల్లాయందంతటను రాయలసీమ క్షామనివారణనిధి వసూళ్లకు "క్షామనివారణదినము" జరిపియు వసూలైన మొత్తాలను ఆంధ్రపత్రిక పేరిట మదరాసుకు పంపగోరెదను.

శ్రీ అందుకూరి యజ్ఞనారాయణశాస్త్రి గారి ఫిడిల్ వాద్యం

చెన్నపురి ఆంధ్రమహాసభ వారి సన్మానము

చెన్నపురి, జూలై 28:—

తెల్లవారులు ఆస్థాన విద్వాంసులు నూడివీడు వాస్తవ్యులు శ్రీ అందుకూరి యజ్ఞనారాయణశాస్త్రిగారి ఫిడిల్ కచేరీ 2½ గంటలపైగా చెన్నపురి ఆంధ్రమహాసభ భవనంలో నిన్న సాయింత్రం రంజకంగా జరిగింది. సభకు చాలామంది పెద్దలు, విద్యార్థులువచ్చి కడవరకూ శ్రద్ధగాకూర్చొని ఆలకించారు. కచేరీ అనంతరము సభ తరపున కార్యదర్శి శ్రీ వి. వెంకటశేషయ్యగారు శ్రీ శాస్త్రిగారిని చందన తాంబూలాలు ఫలములతోనూ, కొంత ద్రవ్యమునిచ్చియు సన్మానించారు. శ్రీ శ్రీరంగం నారాయణబాబుగారు శాస్త్రిగారి పాండిత్యాన్ని రంజకత్వాన్ని ప్రశంసిస్తూ శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి శిష్యులైన వారుకు వారిభాయలు వీరివాద్యంలో విని ఆనందించామని వీరి ప్రశస్తి జగద్విదితమవుతుందని ఆశిస్తున్నామన్నారు.

వాయులీనం పాశ్చాత్యుల సొమ్మైనా శ్రీ వాయుడుగారు మనదేశంలో తమ సొమ్ముగా చేసుకొని అధికమైన ప్రజ్ఞను గడించారు. శ్రీ శాస్త్రిగారు అల్లాంటి నాయుడుగారిదగ్గరా, శ్రీ హరి నాగభూషణంగారి దగ్గరా సాధనచేసి నిరంతరకృషి వల్ల పైకివచ్చారు. వీరి వాద్యంలో నాయుడు టెక్నికూ, శ్రీ నాగభూషణంగారి సంప్రదాయమూ రెండు కనిపిస్తున్నాయి. వీరి అధ్యయనకాలం ముగిసింది. ఇక వీరి ప్రఖ్యాతి దేశంలో వ్యాపించాలి. శ్రీ శాస్త్రిగారు తమకీర్తిని వ్యాప్తిచేసుకుంటారని ఇందుకు ఆంధ్రులు ప్రోత్సహిస్తారనీ నమ్ముతున్నామనీ అన్నారు.

నాకోసం మీరాందోళన పడవద్దు

జిన్నాగారు పంపిన టెలిఫోనువార్త

పెషావరు, జూలై 28:—

"నాకోసం మీరాందోళన పడవద్దు" అని యీవాళ బొంబాయినుంచి జిన్నాగారు టెలిఫోనుద్వారా యిప్పుడు పెషావరులో వున్న భారత ముస్లింలీగ కార్యసంఘసభ్యుడు కాజీమహమదు యీసాగారికి తెలియజేశారు. కాజీగారు స్వంతపనిమీద పెషావరు వచ్చారు.

జిన్నాగారికి ఖులాసాగా వుంటూవుంది అన్నవార్తను జిన్నాగారిముఖతా టెలిఫోనుద్వారా వినడానికి అనేకవందలమంది ప్రధానమంత్రి యింటిదగ్గర చాలాగంటలసేపు కనిపెట్టుకొనివున్నారు. ఈ టెలిఫోను వార్త వచ్చిన వెంటనే దానిని అక్కడికి రచ్చిన ప్రజలకందరికిన్నీ తెలియజేశారు.

పంజాబు మంత్రివర్గం-ముస్లింలీగు

లాహోరు, జూలై 28:—

పంజాబు అసెంబ్లీసభ్యుడైన మాలిక్ బరఖతాలీగారు పంజాబు ప్రధానమంత్రికి యీలాగు వ్రాశారు.

పంజాబు ప్రధానమంత్రి నాయకత్వంకింద యిప్పుడు పంజాబులో యేర్పడినప్రభుత్వం కూడా ముస్లింలీగుప్రభుత్వమే. మాలికుఖిజరు హయతుఖానుగారు పంజాబు అసెంబ్లీ ముస్లింలీగుపార్టీని యేర్పాటుచేశారు. జిన్నాగారు యిప్పుడు మిక్కిలి స్పష్టంగా నేతెలిపారు. గనుక యీ సారి పంజాబు అసెంబ్లీ సభలు జరిగినప్పుడు ముస్లింలీగు పార్టీవారితో కలసి తానుకూడా కూర్చోడానికి ఏర్పాటు చేయకలెను అని బరఖతాలీగారు ప్రధానమంత్రికి వ్రాశారు

బరఖతాలీ గారు ముస్లింలీగు అభ్యర్థిగానే అసెంబ్లీ యెన్నికలకు నిలచి యెన్నికలలో నెగ్గారు. గాని యిప్పుడు పంజాబులో ముస్లింలీగు మంత్రివర్గం వారి ప్రభుత్వమే వుందన్న సంగతి యిప్పటివరకున్ను బరఖతాలీగారికి తెలియనందున వీరు అసెంబ్లీ సభలో ప్రతికూల పక్షంవారితో కలసి కూర్చుంటున్నారు.

రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శి ప్రకటన

బెజవాడ, జూలై 27:—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి నంబూరి ప్రసాదరావుగారు ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆగస్టు 1 తేదీని రాయలసీమ కరువు దినంగా జరుపమని ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయగారి రిచ్చిన విజ్ఞప్తిని నేను బలపరుస్తున్నాను. ఆరోజున ఆంధ్రమహాసభ ఇతర ప్రజాసంస్థలతోనూ కలిసి రాయలసీమ కరువువిధిని వసూలుచేయవలసినదిగా రైతుసంఘాలనూ, రైతువర్కర్లనూ హెచ్చరించుచున్నాను. ఆదినం వసూళ్ళన్నియూ ఆంధ్రమహాసభకే పంపవలెను.

ఎరువులు తయారుచేయుట

ఉద్యోగులకు శిక్షణస్కీము

మదరాసు, జూలై 28:—

ఈ రాష్ట్రంలో పంటల అభివృద్ధికి అవసరమగు ఎరువులు చవుకగ ఎక్కువగ తయారుచేయుటకై కొందరు ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ యిప్పించు స్కీమును ప్రభుత్వంవారు ఆమోదించిరి. ఒక అసిస్టెంటు అగ్రికల్చరు కెమిస్టుకు 3 నెలలు, 1 వ తరగతి హెల్త్ ఆఫీసరుకు 6 నెలలు న్నూ, ఈ రీతిలో మురికినుండి ఎరువుచేయు బెంగుళూరు పద్ధతి నేర్పబడును. 40 మంది సానిటరీ ఇన్స్పెక్టరులను పదేనిమందిని ఒక జట్టుగా రెండు చోట్ల ఇరవైమందికి నాల్గునెలలు శిక్షణ యొసంగబడును. వీరు 40 మునిసిపాలిటీలలోను పంచాయతీలందు పని ప్రారంభింతురు. ఈ స్కీమునకు రూ 40,000, 1943 ఆగస్టునుండి ఒక ఏడాదివరకు ఖర్చునను వ్యవసాయ పరిశోధక కేంద్ర సంఘంవారు రూ. 16000 యిస్తారు.

చక్కెర హెచ్చుధరకు అమ్మినవేరము

మద్రాసు హైకోర్టుతీర్పు

భారత రక్షణ నిబంధనలక్రింద వచ్చిన ఒక క్రిమినల్ అప్పీలులో న్యాయస్థానమయ్యారు నేడు తీర్పునిచ్చారు.

మద్రాసు వాస్తవ్యులు ఎం. ఆర్. సుబ్రహ్మణ్యచెట్టి, ఎం. ఆర్. కృష్ణయ్యార్తి చెట్టి గత అక్టోబరు 22 వ తేదీన ప్రభుత్వ నిర్ణీత సరకు మించి రెండు బస్తాల పంచదారను అమ్మినారని అభియోగము తేబడెను. రెండవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ముద్దాయి లిర్వురకు భారత రక్షణ నిబంధనలక్రింద చెరి రూ 500/- జరిమానాను విధించారు. దానిపై ముద్దాయిలు హైకోర్టుకు అప్పీలుచేశారు

న్యాయమూర్తి తీర్పునిస్తూ మొదటి ముద్దాయిపై విధింపబడిన శిక్షను భాగంచేస్తూ రెండవ ముద్దాయి అమ్మకపువేళ అచ్చట హాజరులేని కారణాన నిర్దోషిగ వదలిపెట్టి జరిమానాను రద్దుచేశారు.

శ్రీ పి. బాసిరెడ్డి, టి. ఎ. రామస్వామి రెడ్డిగారలు ముద్దాయిల తరపునా, క్రౌన్ ప్రాసిక్యూటరు క్రౌన్ తరపునా వాదించారు.

రాకపోకలు

సర్ యం. డి. దేవదాస్‌గారు నిన్న ఢిల్లీకి, శ్రీ యు. యస్. రామసుందరంగారు కలకత్తాకు వెళ్లిరి.

యం. ఆర్. కాజిమిగారు ఇండియా ప్రభుత్వ యూరన్ కంట్రోలరు బొంబాయినుండి నిన్న చెన్నపురికి వచ్చిరి.

ఉద్యోగుల వార్త

ఆర్. మెకింటాషగారు, సూపరింటెండింగు ఇంజనీరు, ఎ. ఇ. ఎబ్రహాము, సి. ఎం. గోవియసు, ఎం. ఎ రహీమాను సాహెబుగార్లు అసిస్టెంటు ఇంజనీర్లు ఇండియా ప్రభుత్వం సివిలిండి ఫెన్సు డిపార్టుమెంటుకి మార్చబడిరి.

కీ॥ శే॥ డా॥ కనక సభాపతిగారు

ఆరోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు కిష్టను ఆర్. కె. కనక సభాపతిగారు జనరలు ఆస్పత్రిలో 26 వ తేదీన చనిపోయిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 29:

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	83-0-	83-8-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం | స్టాకులేదు

ఎక్స్ పెల్లర్	152-0-0	153-0-0

టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి 15-12-9

ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 195-0-0

పప్పు

కాన్పూరు	43-15-3	46-5

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 29 — 1-0 ఇం.

సవరను 1-కి	(టోకు ధర)	52-4-
సవరను 1-కి	(చిల్లర ధర)	52-8-0
పెటా బంగారు	(నులం)	72-8-0
బోల్డు యూపా తులము 1-కి		72-0-0
నీనువెండి తులము 100-కి	(రెడి)	104-12
వెండి తులం 1-కి		1-1 0

ధాన్యపు ధరలు

మద్రాసు, జూలై 29:—

కందిపప్పు (అగ్రా) 195		స్టాకులేదు
పంజాబు సెనగలు 205	37-4-9	37-8-9
,, సెనగపప్పు 205	42-4-9	42-8-9
హిందుస్థాన్ సెనగలు 205		స్టాకులేదు
,, సెనగపప్పు 205		,,
పచ్చాణి (205 పౌ)		31-0-9
కందులు (200 పౌ)		31-0-9
ఉద్దులు (225 పౌ)	31-8-9	32-0-9

మీ జాతక ఫలాలు

శాస్త్రాన్ని అనుసరించి కావాలంటేమూడు వ్రాయండి.

పూర్తి జాతకం ద్వాదశ భావఫలాలూ, దశాంతర్దశలతో ...	రు. 10-0-0
ఒక్కదశకు అంతర్దశలతో	రు. 5-0-0
జన్మత్సరానికి	రు. 1-0-0
గోచారం మాసవారీగా సంవత్సరమునకు	రు. 3-0-0

మీ జాతకచక్రం గాని, వేళతో జననతేదీ గాని ఉత్తరం వ్రాయవేళగాని వ్రాయండి.

వి. కె. శర్మ, కర్మజ్యోతిషాలయం, విశాఖపట్నం

Tel: COOPFIRE. Phone No. 4361. P.B. No. 1249.

కో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్స్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు:
379, సైనాబజారురోడ్డు, ప్రావిన్షియల్ కో-ఆపరేటివు బ్యాంకు బిల్డింగు, మదరాసు.

ప్రెసిడెంటు:
దివాన్ బహదూర్ ఎం. బాలసుందరంనాయుడు, C. I. E.

వైస్ ప్రెసిడెంటు:
రావుబహదూర్ ఎన్. ఆర్. స్వామియప్ప మొదలియార్, M. L. C.

1. మీ గృహములకు, చరాస్థులకును, అగ్నిప్రమాదములవల్ల సంభవించు నష్టములను మా సంఘములో అగ్ని భీమా చేసుకొనిన యెడల మేము మీకు సహాయము చేసెదము.
2. మా సంఘము హిందూదేశములో అగ్ని భీమా వ్యాపారము చేయుటకు ప్రప్రథమములో స్థాపింపబడిన అగ్ని భీమా సహకార సంస్థ.
3. అశాంతి అల్లరులు యెక్కువగాయున్న ఈ రోజుల్లలో మీకు మీ ఆస్థులకు బందిపోటులవలన నష్టములు సంభవించగలవు. ఇట్టి పరిస్థితిలో మా సంఘములో మీరు భీమా చేయిస్తే బందిపోటులవలన మీకు కలిగే నష్టములుకూడ తీరుస్తాము.
4. సహకారసంఘాల రిజిస్ట్రారుయొక్క కనిష్టికిలోబడి మా సంఘము దినదినాభివృద్ధి గాంచుచున్నది.

అగ్నిచోట్లను యేజంట్లు కావలెను.

వివరములకు ఈ దిగువవారికి వ్రాయుడు:

సంబూరు రామకృష్ణారావు, కాకి రామారావు అండ్ కంపెనీ, ప్రిన్సిపలు యేజంట్లు, పవరుపేట, ఏలూరు.

చెలాంతరపు సూర్యనారాయణరావు, ప్రిన్సిపలు ఏజంటు, కాకినాడ.

జి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపలు ఏజంటు, పాత్రరోడ్డు, బెజవాడ.

ఎ. శ్రీరాములునాయుడు, ప్రిన్సిపలు యేజంటు, బందరు.

పి. షన్ముగం, B. A., సెక్రటరీ, మదరాసు.

కో-ఆపరేటివు ఉద్యమమున పనిచేయుచున్న ప్రముఖులందు డైరెక్టర్లుగానున్నారు.

జ్వర వేగమును తెచ్చు రేగుచుండు

జ్వరముతో హెచ్చయిన ప్రమాదము, రక్తమునందు జ్వరము కలుగజేయు విషపదార్థములనుండి వచ్చునని, డాక్టర్లకు ప్రస్తుతము తెలియును. ఈవిషపదార్థముల నెదుర్కొనుటవలన, శరీరమందలి ప్రతి నరమును, అవయవమును నీరసించును.

శరీరమునకు పోషణ అతిశీఘ్రముగా కావలసినప్పుడు, తజ్జనిత ఘనపదార్థములను జీర్ణముచేయలేనంత తక్కువగ జీర్ణశక్తియుండును. అతినుకు మారమైన జీర్ణకోశమునకు క్రమనీయమని, పుష్టికరమైన ఆహార మట్టిస్థితియందు కావలెను. ఆకారణముచే డాక్టర్లు జ్వరములందు హార్లిక్సును ఫారసు చేయుదురు.

హార్లిక్సును తీసికొనుటకు మొదలిడిన రోజునుండి ఆరోగ్య మభివృద్ధి చెందును. బలహీనమైన నరములను, మాంసమును, కండరములను తిరిగి బలమైనవిగా చేయుటకు కావలయుపదార్థము లన్నిటిని కలిగిన పరిపూర్ణమైన ఆహారమే హార్లిక్సు. హార్లిక్సు నూతనమైన శక్తిని, బలమును కలుగజేసి, దృఢమైన ఆరోగ్యమును తిరిగి యిచ్చును. నేడే హార్లిక్సు కొనుటకు మీ కెమిస్టునుగాని, స్టోరులోగాని అడుగుడు.

హార్లిక్స్ స్వస్థతను వేగిరపరచును

H 4147

రక్త-దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, తీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు	రూ.	1—4—0
16 ఔ॥ ,,	,,	3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (డక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

ఉచితము

నెలకు రు 750 లు గణించుకొనండి

అందంలోను, కాంతి, కళలలోను అసలు బంగారంవలె నుండు మా స్టర్లింగు న్యూగోల్డు ఆభరణాలు అమ్ముచు ప్రతి నెల మీరు చాలా డబ్బు సంపాదించు కొనగలరు.

ఒక మెడగొలుసు, ఒకజత గుండీలు, ఒకజత చెవిపోగులు, ఒకజత గాజులు, ఒక బొంబాయి ఫ్యాషన్ ఉంగరము గల శాంపిలు సెట్టు శాంపిలుగా పంపబడును. 1 (2-109)

ఏజన్సీషరతులు క్యాటలాగు ఉచితము.

STERLING NEW GOLD CO., (A. P. M) P. B. 262 Lahore.

కాశ్మీర్ దగ్గులఅమోఘనివారిణి

రూ. 1000 బహుమానము

ఋతుస్రావం

మొట్టమొదటి పిల్లు పిల్లకాలంలో ఇంతకాలం మయినా ఆగిపోయిన ఋతుస్రావముకైనా ఒక్కరోజులో పరిష్కారం, నెలనెలకు ముట్టు ఆగిపోవుటకు కుదర్చగలము. వెల రు. 5-8-0. ఐ. పి. ఛార్జీ అదనం. మెస్మెరైజ్ స్పెషల్: బాధ కలుగక బహుమానము తీరిక సమయమున. ఖరీదు రు. 12-4-0. 100% గ్యారంటీ.

జననిగ్రహం

రంపా: బిడ్డలు పుట్టకుండా వుండడానికి సత్ఫలకరమైన, సురక్షితమైన మార్గం. రెండేళ్లదాకా పూర్తిరక్షణమందు. వెల రు. 3-4. శాశ్వతంగా బిడ్డలు పుట్టకుండులకు పూర్తిరక్షణమందు వెల రు. 7-4. బాగా సంతానమిచ్చునట్లేదని రెండిటికి బాటు ఇంగ్లీషులో జరపాలి. 3 (2-79)

ఈ మందులలో యేదైనా పనిచెయ్యకపోతే బహుమానమిచ్చినవారికి రు. 1000 లు బహుమతి.

KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. M.) Gwalimandi, LAHORE

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.